విశాలాంధ్ర





తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

బుధవారం 29 నవంబర్ 2023 8పేజీలు

బడుగు బలహీనర్గాలకు అభ్యున్నతికే

రాష్ట్ర కుల గణన ప్రాంతీయ అవగాహనా సదస్సు -2023 : కలెక్టర్

సమ సమాజ స్థాపనకు కుల గణన తప్పనిసరి : చిత్తూరు ఎం.పి.రెడ్డెప్ప

తప్పనిసరి కుల గణన అని సర్వే సంస్థలు చెబుతున్నాయి. మేయర్ డా.శిరీష

విశాలాంధ్ర - తిరుపతి : 9 దశాబ్దాల కాలం తర్వాత రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం కుల గణన చేపట్టడం పేదవారి అభ్యున్నతికి దోహదం చేస్తుందని ప్రాంతీయ సదస్సుకు అధ్యక్షత వహించిన తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకట రమణారెడ్డి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కుల గణన -2023ఆవశ్యకత పై తిరుపతి, యస్.పి.యస్.ఆర్. నెల్లూరు, చిత్తూరు, వై.యస్.ఆర్. కడప మరియు అన్నమయ్య జిల్లా ల ప్రాంతీయ సదస్సును మంగళవారం శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో నిర్వహించగా ప్రజాప్రతినిధులు వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తొమ్మిది దశాబ్దాలుగా కుల గణన జరగలేదని, మనదేశంలో 1872 లో తొలిసారిగా జన గణన ప్రారంభమైంది. 1931లో కుల గణన తో కూడిన జన గణన జరిగింది. తరువాత కాలంలో ఎస్సీ, ఎస్టీ కులాల మినహా మిగిలిన వారిని జనరల్ కేటగిరీ కింద లెక్కిస్తూ వస్తున్నారని అన్నారు. ఆ తరువాత చేపట్టిన జనాభా గణనలో గత గణన లు ఆధారంగా పరిశీలనలోకి తీసుకొని వంద శాతం మేరకు పెరుగుతూ వచ్చేదని అన్నారు. అలాకాకుండా శాస్త్రీయంగా వాస్తవంగా ఉన్న కులాల వారి జనాభాను గుర్తించడానికి మన ప్రభుత్వం కుల గణనకు శ్రీకారం చుట్టిందని అన్నారు. 1931లో మన దేశ జనాభా 30 కోట్లు కాగా నేడు 140 కోట్లుగా ఉంది. కులాల వారి జనాభా లెక్కించడం వలన ప్రస్తుత కులాల వారిగా వారి యొక్క సామాజిక, విద్య, ఆర్థిక పురోగతి తెలుసుకోవడం వారికోసం సముచిత విధాన నిర్ణయాలు చేపట్టడానికి, ప్రభుత్వ పథకాలు రూపకల్పనకు ఉపయోగపడనున్నది. సదస్సుకు హాజరైన ప్రజాప్రతినిధులు వివిధ సంఘాల నాయకులు ప్రజలు తమ సందేశాలను ఇవ్వాలని రాతపూర్వకంగా ఇచ్చిన వినతులను కూడా పరిగణంలోకి తీసుకొని నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించనున్నామని వివరించారు. ఆంధ్ర రాష్ట్ర శాసనసభ 2021లో సాధారణ జనాభా గణన 2021తోపాటు కులగణన చేపట్టాలని తీర్మానం ఆమోదించిందని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు కూడా పంపడం జరిగిందని గుర్తుచేశారు.చిత్తూరు పార్లమెంటు సభ్యులు రెడ్డప్ప మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంతరాలు తొలగాలని నిర్ణయించిన మేరకు నేడు నేను ఈ పదవిని వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో చేపట్టానని అన్నారు. బడుగు బలహీన వర్గాలలో ఉన్న అంతరాలు తొలగిపోవాలి నేడు ఈ కుల గణన చేపట్టడం సమ సమాజ స్థాపనకు దోహదపడుతుందని సహకరించాలని అన్నారు.రాష్ట్ర శాసనమండలి సభ్యులు సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి బడుగు బలహీన వర్గాలకు ఆత్మగౌరవం కల్పించిన వ్యక్తిని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వము చేపట్టని విధంగా రాష్ట్రంలో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రాజకీయ ఆర్థిక సమానత్వం కల్పించారని అన్నారు. కుల గణన వల్ల ప్రయోజనం ఉంటుందని మన ప్రక్క రాష్ట్రం తమిళనాడులో 1980లో జరిపారని అప్పటి లెక్కల ప్రకారం బీసీ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ శాతం ఆ రాష్ట్రం పెంచిందని, దీనివల్ల సమానత్వం సాధించగలుగుతామని అన్నారు.తిరుపతి నగర మేయర్ శిరీష మాట్లాడుతూ సమాజంలో అంతరాలు తొలగాలంటే తప్పనిసరి కుల గణన అవసరమని ఎన్నో సర్వే సంస్థలు చెబుతున్నాయని అన్నారు. కుల గణన ఖచ్చితమైన డేటా ఉంటేనే ఆర్థికంగా రాజకీయంగా రాబోవు తరాలకు ఉపయోగపడుతుందని అన్నారు.చిత్తూరు నగర మేయర్ అముద మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని అందువల్లే ఎంతో మంది బడుగు బలహీన వర్గాల మహిళలకు పెద్ద పీట వేసి పదవులు కట్టబెట్టారని అందులో నేను ఒకరిని మా కులాల వారు నాకు కట్టబెట్టిన ఈ పదవికి రాష్ట్ర ముఖ్యమంత్రికి

2లో

సమాజంలో కుల వివక్ష, అంటరానితనంపై

పోరాటం చేసిన విప్లవ మూర్తి మహాత్మ జ్యోతిరావు పూలే

సీపీఐ జిల్లా కార్యదర్శి పి మురళి

విశాలాంధ్ర - తిరుపతి : మహాత్మ జ్యోతిరావు పూలే 133వ వర్ధంతిని పురస్కరించుకొని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి సిపిఐ , దళిత హక్కుల పోరాట సమితి, ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాల వేసి,ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళీ, జిల్లా కార్యదర్శి చిన్నం. కాళయ్యలూ ,మాట్లాడుతూ, వెనుకబడిన బడుగు, బలహీన వర్గాలకు హక్కులు మహిళలకు విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన సేవలో మరువలేనటు వంటివి అని వారు కొని యాడారు. ఈరోజు భారతదేశంలో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచవ్యాప్తంగా అంబేద్కర్ యొక్క సేవలను కొనియాడుతు న్నారంటే అందుకు ముఖ్య బుమీక పోచించివారు మహాత్మ జ్యోతి రావు పూలే ఒకరు,అంబేద్కర్ వీరి యొక్క స్ఫూర్తితోనే హిందూ మత గ్రంధాలన్నిటిని కూడా చదివి అవపోషణ బట్టి రాజ్యాంగాన్ని రక్షణ చేసే సమయం కూడా రాజ్యాంగంలో మానవతా విలువలు ఉండాలని వాటిని పెంపొందిం చాలని రాజ్యాంగంలో, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతత్వం, పెంపొందించు కోవాలని డాక్టర్ బాబాసాహెబ్ రాజ్యాంగంలో పొందుపరచడం జరిగింది. కానీ ఈరోజు జరుగుతున్నతీరు మహనీయులు మహాత్మ పూలే, అంబేద్కర్ ,ఆలోచనలకు పొంతన లేకుండా పోతుంది. భారతదేశంలో ఎస్సీ ఎస్టీ, సమస్యల పట్ల వాళ్లకు జరుగుతున్న అన్యాయాల పట్ల తిరుగులేని

2

రేపు చంద్రబాబు తిరుమల రాక



విశాలాంధ్ర - తిరుమల : **తిరుమల శ్రీవారి దర్శనార్థం మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత నారా** చంద్రబాబు నాయుడు ఈనెల 30 తేదీ గురువారం సాయంత్రం తిరుమలకు రానున్నారు. తన కుటుంబ సభ్యులతో హైదరాబాదు నుండి విమానంలో బయలుదేరి మధ్యాహ్నం 3:50 గంటలకు తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడ నుండి 4 గంటలకు రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి సాయంత్రం 5 గంటలకు తిరుమలలోని శ్రీ పద్మావతి అతిథి గృహాల ప్రాంతంలోని రచన అతిథి గృహానికి చేరుకుంటారు. రాత్రి తిరుమలలో బస చేసి శుక్రవారం ఉదయం 7 గంటలకు తొలుత శ్రీ వరాహ స్వామి వారిని దర్శించుకుని 7.30 గంటలకు తిరుమలేశుని దర్శించుకుంటారు. అదే రోజు ఉదయం 9:30 గంటలకు తిరుమలలో బయలుదేరి తిరుపతి విమానాశ్రయానికి 10:30 గంటలకు చేరుకొని అక్కడనుండి 11:30 గంటలకు విమానంలో విజయవాడకు బయలుదేరి వెళ్లనున్నట్లు టూర్ షెడ్యూల్ విడుదలైంది.

బీ.సీ.ల సంక్షేమం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడనాడాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజు

విశాలాంధ్ర -చిత్తూరు: బీసీల సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడనాడాలని జిల్లా సిపిఐ కార్యదర్శి నాగరాజు తెలిపారు. మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే 133 వ వర్ధంతి ని పురస్కరించుకొని సిపిఐ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ .నాగరాజు మాట్లాడుతూ భారతదేశం లోనే మొట్ట మొదటిగా మహాత్మా అని పిలవపడే మహా పురుషుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. మహాత్మ జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గా ఉంటూ సామాజిక అసమానతలపై అలుపెరు గని పోరాటం చేసి అణగారిన బడుగు బలహీన వర్గాల విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన సామాజిక దర్శికుడు మహాత్మ జ్యోతిరావు పూలే. మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వెనుకబడిన తరగతుల సంక్షేమం ,అభివృద్ధి పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మణి, గోపీనాథ్ ,దాసరి చంద్ర, రమాదేవి,గజేంద్ర బాబు, రఘు, బాలాజీ రావు, లతా తదితరులు పాల్గొన్నారు

యువతలో క్రీడా స్ఫూర్తి నింపేందుకే

ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం:కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అడుదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో 15 సం.ల వయసు నిండిన యువత పాల్గొనేలా 51 రోజులు పాటు క్రీడా పోటీలను నిర్వహించనున్నదని జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ తెలిపారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహణ పై విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువతలో క్రీడా స్ఫూర్తిని నింపేలా, మారుతున్న జీవన శైలిలోని ఒత్తిడిలను దూరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర ద్వారా గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ఏడాది డిసెంబర్ 15 నుండి వచ్చే ఏడాది ఫిబ్రవరి 3 వరకు నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగా క్రికెట్, వాలీబాల్, బాడ్మింటన్, కబడ్డీ, ఖో - ఖో క్రీడలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు, 15 సంవత్సరాల వయసు నిండి ఆసక్తి కలవారు పోటీలలో పాల్గొనవచ్చునని చెప్పారు. రాష్ట్ర స్థాయిలో 3 లక్షల పోటీలు జరగనున్నాయని, ఇందులో జిల్లా లో దాదాపు 10 వేల పోటీలు నిర్వహించనున్నామన్నారు. గ్రామ స్థాయిలో పాల్గొని గెలిచిన వారికి మండల స్థాయిలో, మండల స్థాయిలో గెలిచిన వారికి జిల్లా స్థాయిలో, జిల్లా స్థాయిలో గెలిచిన వారికి రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు. పోటీలలో గెలిచిన వారికి నగదు బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. పోటీలలో పాల్గొనలేని వారి కొరకు యోగా, మారథాన్ వంటివి నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడలలో భాగంగా క్రీడాకారులకు కావలసిన సామగ్రిని ప్రభుత్వం సమకూర్చడం జరుగుతుందని, సచివాలయ పరిధిలో క్రీడాకారులకు అవసరమైన కిట్లు అందుబాటులో ఉంచడం, ఆట మైదానాలను ఎంపిక చేస్తారన్నారు. ఈ కార్యక్రమానికి సచివాలయ పరిధిలో విలేజ్ లెవెల్ ఆర్గనైజర్ గా పంచాయత్ సెక్రెటరీలు, మండల స్థాయిలో ఎంపిడిఓలు, నియోజకవర్గంలో ఆర్డిఓలు, జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ లు ఛైర్మన్ లుగా వ్యవహరించడం జరుగుతుందని, డిఈఓ ల సమన్వయంతో క్రీడాకారులకు పోటీలలో నియమ నిబంధనలపై శిక్షణ ఇవ్వడానికి, సక్రమంగా నిర్వహించడానికి ఫిజికల్ డైరెక్టర్లు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, శాప్ అధికారులను ఏర్పాటు చేయడం, డిపిఓ ల ద్వారా డి ఎల్ డి ఓ లను సమన్వయం చేసుకుని ఆట మైధానాలను ఎంపిక చేసుకోవడం, వైద్యశాఖ ద్వారా ప్రథమ చికిత్సకు అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. అడుదాం ఆంధ్ర కొరకు రిజిస్ట్రేషన్ ప్రారంభమైందని, 1902 నెంబర్ కి కాల్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునని, ఆఖరు ఈ ఏడాది డిసెంబర్ 10వ తేది అని తెలిపారు. ఒక క్రీడాకారుడు గరిష్టంగా 2 క్రీడలకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునని . ప్రభుత్వం పూర్తి పారదర్శకతతో ఈ కార్యక్రమం నిర్వహించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ ఉద్యోగులు, వాలంటీర్లు క్రీడలలో పాల్గొనేందుకు అవకాశం కల్పించడం లేదన్నారు. పోటీలు నిర్వహించే సమయంలో క్రీడాకారులకు భోజన వసతి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోటీలు నిర్వహించే సమయంలో ప్రజలు సంయమనం పాటించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో జెసి శ్రీనివాసులు, డిఇఓ విజయేంద్రరావు, డిఎల్‌డివో రవి ఇతర అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర కుల గణన ప్రాంతీయ అవగాహనా సదస్సు -2023 : కలెక్టర్

కుల గణన అనివార్యమని , శాస్త్రీయ గణాంకాలు అవసరమని సమ సమాజానికి ఉపయోగమని తప్పనిసరి చేపట్టాలని అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సర్వే అధికారులకు మంచి శిక్షణ వుండాలని సూచించారు.ఈ సదస్సులో వివిధ జిల్లాల నుండి కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు లక్ష్మయ్య, పుల్లయ్య, సురేంద్రనాథ్ , కుమార్ రాజా , శాంతి , బాబు , ముస్లిం పెద్దలు, శ్రీరాములు, వేమ నారాయణ , తమ అభిప్రాయాలను, కులాల జీవన విధానం వేదికపై తెలియజేశారు. వాలంటర్ తో పాటు సచివాలయ సిబ్బంది సర్వే చేస్తారు. తప్పనిసరిగా ప్రతి కుటుంబం వద్దకు వెళ్లడం, యాప్ లో నమోదు, వృత్తి, ఆదాయం, పశు సంపద వంటివి నమోదు వివరాలు అందించిన కుటుంబ వ్యక్తి బయో మెట్రిక్, ఓటిపి తో ధృవీకరణ జరగనున్నదని వివరించారు.ఈ సదస్సులో తిరుపతి కుల గణన అధికారి జిల్లా జెసి డి కె బాలాజీ, విసి భారతి, కాపు కార్పొరేషన్ చైర్మన్ శేషగిరి ఎండి కృష్ణమూర్తి చిత్తూరు డిఆర్ఓ రాజశేఖర్ , చిత్తూరు జిల్లా కుల గణన అధికారి జెడ్పిసిఓ ప్రభాకర్ రెడ్డి, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు డైరెక్టర్లు అయిన శాంతి, వనిత, వరలక్ష్మి, సుమతి, తిలక్ బాబు వెంకటనారాయణ, భూపేష్ గోపీనాథ్, పురుషోత్తం ఎల్లప్ప, రమణ ,వివిధ జిల్లాల నుండి హాజరైన ప్రజాప్రతినిధులు వివిధ సంఘాల నాయకులు, సంక్షేమ శాఖల అధికారులు చెన్నయ్య, భాస్కర రెడ్డి, డిఎల్‌డిఓ ఆదిశేషారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

పోరాటం చేసిన విప్లవ మూర్తి మహాత్మ జ్యోతిరావు పూలే

పోరాటాలు చేస్తున్న నాయకులను రాజ్యాంగానికి విరుద్ధంగా పోలీసులు వ్యవహరిస్తున్నారు. అందుకు ఉదాహరణగా నవంబర్ 26 జరిగిన సంఘటన ,భారతదేశం వ్యాప్తంగా రాజ్యాంగ పరిరక్షణ దినంగా పాటించుకుంటూ, ప్రజలు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేస్తూ, సభలు సమావేశాలు జరుపుకుంటుంటే, ప్రజల కోసం పనిచేస్తున్న కమ్యూనిస్టు పార్టీ నాయకులను, ఇళ్లల్లోనే పోలీసులు నిర్బంధించడం జరిగింది. అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మహాత్మ జ్యోతిరావు పూలే (అస్పృశులకు) ఈనాడు ఎస్సీలకు, ఎస్టీలకు , స్త్రీలకు విద్యను నేర్పించడం ద్వారా జ్ఞానాన్ని అందించి, వారిలో చైతన్యాన్ని మార్పును తేవాలని భావించాడు. అందులో భాగంగానే ఆయన బాల్యవివాహాలు, జరిపించడం, జరిగింది. కానీ ఈనాడు పాలకవర్గాలు ప్రజలను మరింత మూఢనమ్మకాల్లోకి నెట్టుతూ వారి మీద ఆచారాల పేరుతో, అనేకమైన మూఢనమ్మకాలతో, దేవుడుపేరుతో , అటు గుడి, ఇటు మసీదు, అంటూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ. మహాత్మా పూలే ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారు. ఈరోజు మనం మహాత్మ పూలేని అర్థం చేసుకోవాలంటే ఆయన జీవితాన్ని ప్రతి ఒక్కరము చదవాలి, ఆయన రచించిన గ్రంథాలను మనం చదవాలి, అప్పుడే పాలకవర్గాలను మనం ప్రశ్నించిన వాళ్లమవుతాము, అని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో పాల్గొన్నవారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే రాధాకృష్ణ, జెల్ల విశ్వనాథ్, శ్రీరాములు ,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు, పద్మనాభరెడ్డి, డి రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

సాంబయ్యపాలెంలో 'బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ'

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం సాంబయ్య పాలెంలో మంగళవారం 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ' నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతినాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమ జరిగింది. గాలి చలపతి నాయుడు ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరించారు. వైసీపీ పాలనలో అభివృద్ధి జాడ కనిపించలేదన్నారు. ఎక్కడ చూసినా అవినీతి రాజ్యమేలుతోందన్నారు. ఇకనైనా ఒక్క చాన్స్ కు తావు లేకుండా ప్రజలు అర్థం చేసుకుని తెలుగు దేశం పార్టీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చింతగింజల సునీల్ కుమార్, ముని చంద్రా రెడ్డి, సుబ్బారెడ్డి, గణేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్యం కోసం ఆరోగ్యశాఖ అధికారులు చిత్త శుద్ధితో పనిచేయాలి

విశాలాంధ్ర - పుంగనూరు: -మండలంలోని ముడిపాపన పల్లె వద్ద ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల ఎంపీపీ భాస్కర్ రెడ్డి ఎంపీడీవో నారాయణ మంగళవారం రోజున సందర్శించి డాక్టర్లు సిబ్బందితో సమావేశం కావడం జరిగింది ఈ సందర్భంగా మండల ఎంపీపీ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యం కోసం ఆరోగ్యశాఖ కు సంబంధించిన డాక్టర్లు సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు ప్రభుత్వ వైద్యశాలకు అనేకమంది పేదవారు వైద్య సేవలు కోసం రావడం జరుగుతుందని వారిని మర్యాదపూర్వకంగా పలకరిస్తూ వారికి సంబంధించిన జబ్బుకు వైద్యం అందించాలని సూచించారు రాష్ట్ర ప్రభుత్వం వైద్య శాఖలో ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు సూచించాలని తెలియజేశారు మందులు వైద్యశాల నందు కొరత లేకుండా ఎప్పటికప్పుడు డాక్టర్ దృష్టి పెట్టి ఉన్నత అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరడం జరిగింది ఇది నిర్వహణలో డాక్టర్స్ గాని సిబ్బంది నిర్ లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు ప్రజా ఆరోగ్యమే మహాభాగ్యంగా భావించి భగవంతుడు మీకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సేవ చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సిబ్బంది తతలు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల జీవితాలు మారాలంటే మరలా జగనన్న రావాలి

విశాలాంధ్ర పుంగనూరు:-పట్టణంలోని రెండవ సచివాలయ పరిధిలో మంగళవారం రోజున వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ హలీం భాషా అధ్యక్షతన పట్టణ సచివాలయాల కన్వీనర్ వరదారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర జానపద కళల చైర్మన్ కొండవీటి నాగభూషణం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గడపగడప నాయకులు కో ఆప్షన్ సభ్యులు కౌన్సిలర్లు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం జరిగింది ఈ సందర్భంగా చైర్మన్ హలీం భాష మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల జీవితాలు బాగుపడాలంటే మరలా రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు పట్టణ పార్టీ అధ్యక్షులు గంగారాపు జయరాం కౌన్సిలర్లు అమ్ము జేఏసి నరసింహులు కిజర్ ఖాన్ నాయకులు పెయింట్ శ్రీనివాసులు మాజీ మండల్ కోఆప్షన్ సభ్యులు ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీయూ తెలుగు విభాగం ఆధ్వర్యంలో

ధర్మనిధి ఉపన్యాస కార్యక్రమం

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖ పక్షాన బుధవారం ధర్మనిధి ఉపన్యాస కార్యక్రమం నిర్వహించనున్నారు. ఆచార్య జాస్తి సూర్యనారాయణ పేరుతో ఈ ధర్మనిధి ఉపన్యాస కార్యక్రమం చేపట్టనున్నారు. "సంస్కృత సాహిత్యం ఉత్తర రామ చరిత వైశిష్ట్యం "అనే అంశంపై జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఆచార్యులు కొంపెల్ల రామ సూర్యనారాయణ ప్రసంగిస్తారు. బుధవారం ఉదయం 10:30 గంటలకు ఎస్వీయూ సెనేట్ హాల్లో ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది. వర్సిటీ ఇన్ చార్జి వీసీ ఆచార్య జీఎం సుందరవల్లి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. సాహిత్యవేత్తలు, విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని ఎస్వీయూ తెలుగు విభాగాధిపతి ఆచార్య ఆర్. రాజేశ్వరమ్మ తెలిపారు.

మాజీ మంత్రి సంతాపం

విశాలాంధ్ర - గంగవరం : మండలం తాళ్లపల్లి పంచాయతీ ఏడూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోలార్ ముని వెంకటప్ప మృతికి మాజీ మంత్రి అమర్నాథరెడ్డి మంగళవారం సంతాపాన్ని తెలియజేశారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా పర్యటిస్తున్న ఆయన మృతి విషయం తెలుసుకుని వారి స్వగ్రా మానికి చేరుకున్నారు. వెంకటప్ప భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబీకులను పరామర్శించి తన సానుభూతిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, సోమశేఖర్ గౌడ్,ప్రతాప్ కుమార్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, రమణారెడ్డి లతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు జనసేన నాయకులు ఉన్నారు.

వైసిపి తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం: ఎంపీపీ

విశాలాంధ్ర - పుంగనూరు:-మండలంలోని బోడేవారి పల్లి పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామ సచివాలయంలో వై ఏ పి నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని మండల సచివాలయ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల ఎంపీపీ భాస్కర్ రెడ్డి పాల్గొని రాష్ట్రానికి జగనన్న ఆవశ్యకతను ప్రజలకు సభ ద్వారా వివరించడం జరిగింది. జగనన్న తోనే గ్రామాల అభివృద్ధి చెంది గాంధీజీ కలలగన్న గ్రామస్వరాజ్యం సాధ్యమవుతుందన్నారు. గ్రామాల అభివృద్ధి చెందాలంటే మరల వైయస్ జగన్మోహన్ రెడ్డినీ ముఖ్యమంత్రి చేయాల్సిన అవసరం ఉందని ప్రజలంతా ఆయనకు రాబోయే 2024 ఎన్నికల్లో అండగా నిలవాలని కోరారు ఈ కార్యక్రమంలో గోల్కొండ చైర్మన్ నాగరాజు రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి ఆర్టీసీ మద్దూరు యూనియన్ నాయకులు జయరాం రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి చెంగారెడ్డి పాల్గొన్నారు.

అనాలోచిత నిర్ణయాల వలెనే రాష్ట్రం అధోగతి

-మాజీ మంత్రి అమరనాథ్ రెడ్డి

విశాలాంధ్ర - గంగవరం : మండలం కలగటూరు పంచాయతీ అరసనపల్లి, హరిజనవాడ, కలగటూరు, తాళపల్లి, తమ్మిరెడ్డి పల్లిలలో ఇంటింటికి తెలుగుదేశం, బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా పర్యటించిన మాజీ మంత్రివర్యులు శ్రీ. ఎన్. అమరనాథ రెడ్డి ఈ సందర్భంగా అరసనపల్లి గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించి గ్రామస్తులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.గత నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలలోకి తీసుకెళ్లడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. తమ అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రం అధోగతి పాలైందని అన్ని వ్యవస్థలతో పాటు అన్ని రంగాలు నిర్వీర్యమయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రతాప్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు విష్ణువర్దన్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, ప్రసాద్ నాయుడు, హరి, రామ్మోహన్, యుగంధర్ మరియు కలగటూరు పంచాయతీ నాయకులు రాజేంద్ర రెడ్డి, సర్దార్, శివాజీ, శివారెడ్డి పాల్గొన్నారు.

ఆంధ్రకు జగన్ కావాలి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :- మండలంలోని పార్లపల్లి గ్రామంలో మంగళ వారం ఆంధ్రకు జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షుడు ఆరణి విద్యానాథరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు, ఆంధ్ర రాష్ట్రానికి జగన్ మోహన్ రెడ్డి ఎందుకు కావాలి అంటే ఆయన కులమతాలకు అతీతంగా పరిపాలన కొనసాగిస్తున్నారు, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి నేరుగా వారి ఖాతాలకు చేరుతున్నాయి.అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఇంటికి అందించాడు గనుక ఆయనను మళ్ళీ అధికారంలోకి వచ్చే విధంగా బాధ్యత మనందరి బాధ్యత ఉందని మండల పార్టీ అధ్యక్షుడు ప్రతి ఒక్కరికి తెలియపరిచారు, ఈ కార్యక్రమంలో సూపరిడెంట్ త్రివిక్రమరావు వైఎస్ఆర్సిపి జొన్నలు గోపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ మునికృష్ణారెడ్డి, జె సి ఎస్ కన్వీనర్ అందెన భాస్కర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ హరినాథ్ రెడ్డి, సురుటుపల్లి దేవస్థానం బోర్డు మెంబర్ అజయ్ కుమార్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, చలపతి, హరి ప్రసాద్, దేవత సంజీవయ్య,వాలంటీర్లు గృహ సారథులు సచివాలయం సిబ్బంది, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు,

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ క్రైమ్ పోలీస్ కానిస్టేబుల్

ఆసుపత్రిలో పరామర్శించిన తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర - రామచంద్రాపురం : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ మండలంలోని నెత్త కుప్పం పంచాయతీ.. ఎల్విపురంకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ కె.ఎస్.గిరిబాబును తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. స్విమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గిరిబాబుకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు తుడా చైర్మన్ సూచించారు. సర్జరీ చేయాల్సి ఉందని డాక్టర్లు మోహిత్ రెడ్డికి తెలిపారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. గిరిబాబు తండ్రి, వైఎస్ఆర్సీపీ నాయకులు సుధాకర్ రెడ్డి, కుటుంబ సభ్యులను మోహిత్ రెడ్డి పరామర్శించి ధైర్యం చెప్పారు. తిరుపతి క్రైమ్ బ్రాంచ్ లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న గిరిబాబు సోమవారం రాత్రి బైక్ లో వెలుతూ మడపం పల్లి వద్ద ప్రమాదానికి గురయ్యారు. మోహిత్ రెడ్డి వెంట కొత్తవేప కుప్పం సర్పంచ్ బోడిరెడ్డి హిమాల్ రెడ్డి ఉన్నారు.

సామాజిక అసమానతలను రూపు మాపేందుకు కృషి సల్పిన మహాత్మా జ్యోతిరావు పూలే

మహాత్మా జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి

విశాలాంధ్ర – తిరుపతి : అణగారిన వర్గాల ఆశా జ్యోతి, సామాజిక అసమానతలను రూపు మాపేందుకు కృషి సల్పిన మహ పురుషుడు మహాత్మా జ్యోతి రావు పూలే అని జిల్లా కలెక్టర్ కే వెంకట రమణారెడ్డి అన్నారు.మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహాత్మా జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికార శాఖ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, డిఆర్ఓ పెంచల కిషోర్, జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ మరియు సాధికార ఇంఛార్జి అధికారి భాస్కర్ రెడ్డి ఇతర అధికారులతో కలిసి మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యమకర్త, సంఘసేవకుడు, సామాజిక తత్వవేత్త, మహిళా అభ్యుదయ వాది, నిరంతరం మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.సమాజంలో కుల వివక్ష, అంటరానితనంపై పోరాటం చేసి, వెనుకబడిన బడుగు, బలహీన వర్గాలకు హక్కులు, మహిళలకు విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త అని పేర్కొన్నారు. మహాత్మా జ్యోతి రావు పూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీనజన బాంధవుడన్నారు. సమ సమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రదాతగా, కాంతి రేఖగా నిలిచారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, గిరిజన సంక్షేమ శాఖ అధికారి సూర్య నారాయణ, ఏబిసిడబ్ల్యుఓ కృష్ణయ్య, వెంకటేష్, జ్యోత్స్న, బిసి సంక్షేమ శాఖ, తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అసమానతల నిర్మూలనకు పూలే కృషి

విశాలాంధ్ర – తిరుపతి : సమాజంలో అసమానతల నిర్మూలనకు మహాత్మా జ్యోతిభా పూలే ఎనలేని కృషి చేశారని ఏపిఎస్ పిడిసిఎల్ డైరెక్టర్లు వి.ఎన్. బాబు, ఎన్విఎస్ సుబ్బరాజులు పేర్కొన్నారు. ఏపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో మంగళవారం ఉదయం మహాత్మా జ్యోతిభా పూలే వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ (ఫైనాన్స్) వి.ఎన్. బాబు, డైరెక్టర్ (టెక్నికల్, హెచ్ఆర్డి) ఎన్విఎస్ సుబ్బరాజులు మాట్లాడుతూ సమాజంలో స్త్రీలు, నిమ్న కులాల ప్రజలకు ఎదురయ్యే సాంఘిక దుశ్చర్యలపై జ్ఞానోదయాన్ని కల్పించేందుకు పూలే ఎనలేని కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఎన్. శివప్రసాద రెడ్డి, చీఫ్ జనరల్ మేనేజర్లు వై. లక్ష్మీ నరసయ్య, కె. గురవయ్య, జాయింట్ సెక్రటరీ ఎ. రాధాజయశ్రీ, జనరల్ మేనేజర్లు గోపాల కృష్ణ, చంద్ర శేఖర రావు, రామచంద్ర రావు, శోభావాలంటీనా, సురేంద్రరావు, శ్రీకాంత్, శ్రీనివాసబాబు, బిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు చలపతి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల దాహార్తి తీర్చిన కలవగుంట భరత్ రెడ్డి

విశాలాంధ్ర–తొట్టంబేడు: జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి గిరిజనుల దాహార్తి తీర్చారు. ఎంతో గొప్ప మనసుతో తమ దాహార్తి తీర్చిన కలవగుంట భరత్ రెడ్డి గిరిజనులు అభినందించారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. తొట్టంబేడు మండలం శేషమనాయుడుకండ్రిగ పంచాయతీ పరిధిలోని గిరిజన కాలనీలో 70 కుటుంబాల గిరిజనులు నివాసం ఉంటున్నారు. వీరు గత కొంతకాలంగా తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. వీరు తాగే నీటిలో క్లోరిన్ శాతం అధికంగా ఉండటంతో రైతుల పొలాల వద్దకు వెళ్లి తాగు నీరు తెచ్చుకోవాల్సి వస్తోంది. ఇక్కడ బోర్లు వేసినా ఫలితం కనిపించడం లేదు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన నీటి ట్యాంకులోకి బోరు ద్వారా మురుగునీరు కలుస్తోందని గిరిజనులు వాపోతున్నారు. ఈ సమస్య పలు పర్యాయాలు అధికారులకు చెప్పినా పట్టించుకోలేదు. దీంతో వారు తాగునీటి కోసం రైతుల పొలాలను ఆశ్రయించాల్సి వస్తోంది. ఈ సమస్య పత్రికల్లో ప్రచురితం కావడంతో జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి స్పందించారు. శేషమనాయుడు కండ్రిగ గిరిజనులకు ట్యాంకు ద్వారా మినరల్ వాటర్ పంపి సమస్య తీర్చారు. అధికారులు స్పందించి శేషమనాయుడుకండ్రిగ గిరిజనుల తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కలవగుంట భరత్ రెడ్డి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

ఓటరు జాబితా తయారీపై పులివర్తి నాని ఫిర్యాదు

విశాలాంధ్ర – తిరుపతి : తిరుపతి పార్లమెంట్ పరిధిలోని వైసీపీ దొంగఓట్లు దాదాపు చంద్రగిరిలో 20000 దొంగోట్లు ఏకించారు ఏని లకి అన్నిసార్లు ఫిర్యాదు చేసిన 1దొంగఓటు కూడా తీయలేదని చంద్రగిరి తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పులివర్తినాని ఫిర్యాదు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసారు. తిరుపతి నియోజకవర్గంలో దాదాపు 17000 దొంగఓట్లు వున్నాయి అని వాలంటీర్ లను తీసుకెళ్లి సర్వే చేయంచగా వాలంటీర్ కూడా దొంగఓట్లు వున్నాయి అని నిర్ధారించారు, పై అధికారులకి తెలిపరిచారు. పైఅధికారులు ఒక్క దొంగఓటు కూడా తీయలేదు కనీసం చనిపోయినవారి ఓట్లు కూడా తొలగించలేదని కలెక్టర్కి సుగుణమ్మ, నరసింహ యాదవ్ కంప్లైంట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పులుగోరు మురళి కృష్ణ రెడ్డి, దంపూరి భాస్కర్ యాదవ్, శ్రీధర్ వర్మ, మునిరామయ్య, సత్యవేడు ఎమ్మెల్యే హేమలత తిరుపతి రూరల్ ఈశ్వర్ రెడ్డి, పేరూరు శ్రీను, రామచంద్రపురం తిరుమల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు మహాత్మా జ్యోతిరావు పూలే

విశాలాంధ్ర - పెద్దపంజాణి : మహాత్మ జ్యోతిరావు పూలే 133వ వర్ధంతిని పురస్కరించు కొని మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం మండల అధ్యక్షులు ఎన్ రెడ్డప్ప మండల వైసీపీ కన్వీనర్ బాగా రెడ్డి జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రెడ్డప్ప మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే భారతదేశంలో మొదటిసారిగా మహిళల విద్య కోసం పాటుపడిన మహానుభావుడని మనమందరం ఆయన అడుగుజాడల్లో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ నెంబర్ రహీం తుల్లా బొమ్మ రాజు పల్లి సర్పంచ్ అమర్నాథరెడ్డి మదనపల్లి సర్పంచ్ రమేష్ ఎంపీటీసీలు ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది వైసీపీ నాయకులు ముద్దేపల్లి కృష్ణ మూర్తి రెడ్డి భాష నాగరాజా సుధాకర్ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

రేపు శ్రీకాళహస్తిలో ఉద్యోగ మేళా

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని ఎస్వీయే ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో ఈ నెల 30వ తేదీ గురువారం ఉదయం 10గంటల నుంచి జేకేసీ ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత తెలిపారు. ఈ మేరకు ఆమె మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ జాబ్ మేళా కు ఫాక్స్ కాన్ టెక్నాలజీ గ్రూప్ ఆఫ్ కంపెనీ వారు హాజరవుతున్నట్లు ఆమె తెలిపారు. పదవ ఉత్తీర్ణత సాధించి 18–29ఏళ్ల మధ్య వయసు గల యువతులు ఈ ఇంటర్వ్యూకు అర్హులని శ్రీలత పేర్కొన్నారు. ఎంపికైన వారికి నెలకు రూ.17వేలు వేతనం చెల్లిస్తారన్నారు. ఆసక్తి గల వారు కొవిడ్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పాన్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం, విద్యార్హత ధృవీకరణ పత్రాలు. రెండు పాస్ పోర్టు సైజు ఫోటోలు తీసుకురావాలని ఆమె కోరారు. మరిన్ని వివరాలకు 9440502338 లేదా 9840332850 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని ఆమె సూచించారు. నిరుద్యోగులు ఈ అవకాశం వినియోగించుకోవాలని డాక్టర్ శ్రీలత కోరారు.

మహాత్మ జ్యోతిరావు పూలే 133 వర్ధంతి

విశాలాంధ్ర – తిరుపతి : మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా తిరుపతి బాలాజీ కాలనీ కూడలిలో వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష. తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని బాలాజీ కాలనీలో కూడలి లో మహాత్మ జ్యోతిరావు పూలే 133 వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఉదయం బీ.సీ. సంఘర్షణ సమితి ఆధ్వర్యంలోనే తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సమాజంలోని అట్టడుగు జనావళి అభ్యున్నతి కొరకు ఏకైక ధ్యేయంగా పనిచేసిన నిరాడంబర జీవితాన్ని గడిపారు పూలే గారు, అహంకారం, ఆధిపత్యం, అజ్ఞానం, అంధకారం అంటే జ్యోతిరావు పూలే అందర్నీ ఆనందాన్ని కోరుకున్న ఆశావాది పూలే గారు. ఈ కార్యక్రమంలో బీ.సీ. సంఘర్షణ సమితి సభ్యులు లక్ష్మయ్య యాదవ్, కేశవులు, అక్కినపల్లి లక్ష్మయ్య, సాకం ప్రభాకర్, వెంకటరమణ, అశోక్ సామ్రాట్ యాదవ్, మస్తానమ్మ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చక్రాల ఉష జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు తెలుగు మహిళ అక్కకారులు చక్రాల ఉష జన్మదిన వేడుకలు మంగళవారం అభిమానులు ఘనంగా నిర్వహించారు. లోబావి వద్దగల శ్రీ స్వయంభు స్వామి ఆశ్రమంలో సుబ్రమణ్య స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా పేదలకు అన్నదానం చేశారు. అనంతరం కొత్తపేట హరహర బావి వీధిలో తెలుగు మహిళలు చక్రాల ఉషకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. చక్రాల ఉష ఇటువంటి పుట్టిన రోజులు మరిన్ని జరుపుకోవాలని ఆశీర్వదిస్తూ రాబోవు రోజుల్లో ఆమె మరిన్ని ఉన్నత పదవులు పొందాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమం లో అనూష, స్వర్ణమ్మ, అమ్ములు, రత్న, కేశవ్ లోకేష్, రాజు, బుజ్జి, కవిత, సునీత, ప్రసన్న, నాయుడు, సవిత, రాణమ్మ తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో చుక్కల దుప్పికి గాయాలు

విశాలాంధ్ర – చంద్రగిరి: కుక్కల దాడిలో ఓ చుక్కల దుప్పికి గాయాలయ్యాయి. ఇటీవల చంద్ర గిరి మండలం పరిధిలోని పనపాకం పంచాయితీ గడ్డంవారి పల్లి గ్రామంలో వరుస సంఘటనలు చోటుచేసుకుం టున్నాయి. గ్రామస్థల వివరాల మేరకు గురువారం ఉదయం 9 గంటల సమయంలో గడ్డ కింద పల్లి సమీప అటవీ ప్రాంతం నుంచి చుక్కల దుప్పి దారితప్పిపోయి పంట పొలాల వైపు వచ్చింది. దుప్పి రాకను పసిగట్టిన ఊర కుక్కలు తరుముకుంటూ వేటాడి దాడికి పాల్పడ్డాయి. దీంతో దుప్పి మోహం వద్ద బలమైన రక్తగాయం కావడంతో స్థానికులు కుక్కలను తరిమివేయటం జరిగింది. కుక్కల దాడిలో గాయపడిన దుప్పిని గ్రామస్తులు రక్షించి, అటవీ అధికారులకు సమాచారం అందించారు. దుప్పిని పరీక్షించిన అధికారులు దుప్పికి మెరుగైన వైద్యం అందిస్తామని తెలిపారు. గత నాలుగు రోజులు క్రితం కుక్కల దాడి లో అదే గ్రామ సమీపంలో చుక్కల దుప్పి మృతి చెందిన సంఘటన మరవక ముందే మరో సారి మరో చుక్కల దుప్పి పై కుక్కలు దాడి చేయడం జరిగిందని స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు స్పందించి వన్యప్రాణులను పై వరుస కుక్కల దాడుల నుండి రక్షించవలసిందిగా గ్రామస్థులు అధికారులను కోరారు.

ముక్కంటి సేవలో సినీ హీరో సాయి ధరమ్ తేజ్

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని మంగళవారం సినీ కథానాయకుడు సాయి ధరమ్ తేజ్ దర్శించుకున్నారు. ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఈయనకు దక్షిణ గోపురం వద్ద సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్వో సతీష్ మాలిక్, రవి, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్ నాయుడు, సుబ్రహ్మణ్యం, సుదర్శన్ రెడ్డి, పసుపులేటి కామేశ్వరరావు, సూరా వారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నాడు–నేడుతో అంగన్వాడీ కేంద్రాల రూపురేఖలు మారనుంది

విశాలాంధ్ర – కార్వేటినగరం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న నాడు–నేడు పథకం ద్వారా అంగన్వాడీ కేంద్రాల రూపు రేఖలు మారనున్నాయని జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి నాగశైలజ అన్నారు.మంగళవారం వెలుగు కార్యాలయం సమావేశ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి మాట్లాడుతూ గత 30 సంవత్సరాల క్రితం నిర్మాణాలు చేపట్టిన అంగన్వాడీ భవనాలకు రాష్ట్ర ప్రభుత్వం నాడు–నేడు పథకం ద్వారా మహర్ద దశ కల్పించడానికి లక్షలు వెచ్చించనున్నట్లు పేర్కొన్నారు. అంగన్వాడీ వర్కర్లు, విద్యార్థుల తల్లులతో కమిటీ ఏర్పాటు చేసి వారికి బ్యాంకుల్లో ఖాతాలు ప్రారంభించాలని సూచించారు. నాడు– నేడు పనులను నాణ్యతతో కూడిన మర్మత్తులు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ ఏ పీవో వెంకటరమణారెడ్డి, ఎస్ఎస్ఏ ఈఈ మధుసూధనావు, సీడీపీవో పద్మసునంద, ఎంఈవో విజయకుమార్. ఎంఈవో 2 మనోజ్కుమార్, వెదురుకుప్పం ఎంఈవో ఉమామహేశ్వరరెడ్డి, మోహన్రెడ్డి, సూపర్వైజరు ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, పలువురు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే దార్శనికత ఆచరణీయం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భారతీయ సమాజంలోని సాంఘిక దురాచారాలను రూపుమాపడానికి కృషి చేసిన మహాత్మా జ్యోతిబా పూలే దార్శనికత ప్రతి ఒక్కరూ ఆచరించదగ్గదని తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం నాయకులు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా పూలే చిత్రపటానికి పూజలు చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో అమలు చేసిన వంద సంక్షేమ పథకాలను రద్దు చేసి రూ.34 వేల కోట్ల బీసీ నిధులను దారి మళ్లించిన వైఎస్ జగన్ బీసీ ద్రోహిగా చరిత్ర కెక్కారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బి.రేణుకాదేవి, వన్నెకుల క్షత్రియ సాధికారిక సమితి రాష్ట్ర సభ్యులు మిన్నల్ రవి, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, బీసీ విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, తిరుపతి పార్లమెంటు కార్యదర్శులు యమ్ యస్ రెడ్డి, అత్తిరాల భాస్కర్ గౌడ్, బీసీ విభాగం నాయకులు రామచంద్రయ్య, లోకేష్, భీమాల భాస్కర్, చిల్లకూరు మణి, శ్రీకాళహస్తి పాల సరఫరా సహకార సంఘం మాజీ ఛైర్మన్ రావిళ్ళ మునిరాజా నాయుడు, టీయన్ టీయూసీ శ్రీకాళహస్తి నియోజకవర్గ అధ్యక్షులు వెంకటేష్ చౌదరి, తొట్టంబేడు మండల నాయకుడు కన్నలి ప్రతాప్ రెడ్డి, ఎస్సీ విభాగం నాయకుడు దారా పాండు, మైనారిటీ విభాగం తిరుపతి పార్లమెంటు ప్రధాన కార్యదర్శి షేక్ జీలానీ బాషా, కార్యదర్శి అస్మత్, శ్రీకాళహస్తి పట్టణ నాయకులు షేక్ మహమ్మద్, షేక్ రఫీ, గిరిజన విభాగం నాయకుడు పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే ఆశయాలు కొనసాగిద్దాం

-వడ్లతాంగళ్ బాలాజీ ప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిద్దామని ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్లతాంగళ్ బాలాజీ ప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి మండలం టీఎంవీకండ్రిగలో మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాలాజీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి జ్యోతిరావు పూలే ఎన్నో పోరాటలు చేశారన్నారు. త్వరలోనే బీసీ సహాయంతో అన్ని జిల్లాల్లో జ్యోతిరావు పూలే విగ్రహాలను ఏర్పాటు చేస్తామన్నారు. శ్రీకాళహస్తిలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి సహకారంతో పూలే విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మునిరాజారెడ్డి, మాధవరెడ్డి, శ్రీనివాసులు, లోకేష్, గోవర్ధన్ తదితర బీసీ నేతలు పాల్గొన్నారు.

లైసెన్సులేని కల్లు దుకాణం ధ్వంసం

- నిర్మాణాన్ని అడ్డుకున్న స్థానికులు

విశాలాంధ్ర - చౌడేపల్లి : సంత గేటుకు సమీపంలో గల ఓ పొలంలో ఉన్న కల్లు దుకాణాన్ని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది నిర్వాహకులు మరల నిర్మించ తలచినందున స్థానికులు వారిని అడ్డుకున్నారు చౌడేపల్లి పట్టణంలోని సంత వద్ద చౌడేపల్లి నుంచి ఆమిని గుంటకు కందికుంట మీదుగా నూతనంగా రోడ్డు మార్గం ఏర్పాటు చేశారు చౌడేపల్లి కి కూతవేటు దూరంలో రోడ్డు పక్కనే ఓ కల్లు దుకాణం వెలసింది ఆమిని గుంట నుంచి చౌడేపల్లి కి ఉన్నత పాఠశాల వివిధ పాఠశాలలకు చెందిన బాలికలు వస్తుంటారు అంతేకాకుండా ఇరువైపులా పొలాలకు వెళ్లేందుకు మహిళలు ఆ మార్గం నుంచి వెళుతుంటారు కల్లు దుకాణం వల్ల తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మహిళలు వాపోతున్నారు దీంతో స్థానికులు ఈ ప్రాంతంలో కల్లు దుకాణం నిర్మించరాదని నిర్వాహకులను అడ్డుకున్నారు ప్రశాంతంగా ఉన్న ఈ వాతావరణం లో కల్లు దుకాణం ఏర్పాటు చేయరాదని లైసెన్సు లేకుండా అనధికారికంగా నిర్వహిస్తున్నారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు కల్లు దుకాణాన్ని మరల ఆ ప్రాంతంలో నిర్మిస్తే ఆందోళన చేపడతామని స్థానికులు పేర్కొంటున్నారు.

నియోజకవర్గం మహాసభను విజయవంతం చేయండి: కత్తి

విశాలాంధ్ర - వెంకటగిరి : స్థానిక వెంకటగిరిలో ఏఐవైఎఫ్ ఆఫీస్ నందు కరపత్రాలు విడుదలడిసెంబర్ 3 వ తేదీ జరిగే అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కత్తిరవి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువత జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్రభుత్వ శాఖల్లో వెంటనే ఖాళీగా ఉన్న రెండు లక్షల 35వేల ఉద్యోగాలను భర్తీ చేస్తానని చెప్పి ప్రతి సంవత్సరం జనవరిలో జాబ్ క్యాలెండర్ను విడుదల చేస్తామని చెప్పి ఇంతవరకు నోటిఫికేషన్ విడుదల చేయకుండా నిరుద్యోగులను నట్టేట ముంచుతున్నది ప్రతి సంవత్సరం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్నారు జిల్లా వ్యాప్తంగా పోటీ పరీక్షలకు నిరుద్యోగులు వేలకు వేలు ఫీజులు కట్టుకోలేనటువంటి పరిస్థితుల్లో కోచింగ్ సెంటర్లో ఉన్నారు నిరుద్యోగులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించకుండా కార్పొరేషన్ ను నిర్వీర్యం చేస్తున్నారు ఈ తరుణంలో వెంకటగిరి నియోజకవర్గంలో యువతను ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కొరకు అఖిలభారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ కృషి చేస్తున్నది జిల్లావ్యాప్తంగా నిరుద్యోగులు యువకులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం చర్చించి భవిష్యత్తు ఉద్యమ రూపకల్పనకు డిసెంబర్ 3 వ తేదీ వెంకటగిరిలో జరుగుతున్న నియోజకవర్గ మహాసభను ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.అనంతరం ఈ సమావేశానికి సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున్, వెంకటగిరి నియోజకవర్గ కన్వీనర్ జయ కృష్ణ, సాయికుమార్. కుమార్ ,.గుణశేఖర్,నారాయ్య, సాల్ పక్షి పాల్గొన్నారు.

క్యాడర్ లేని నాయకులా ముఖ్యమంత్రిని విమర్శించడం

ఆంధ్రప్రదేశ్కు జగనే ఎందుకు కావాలన్న కార్యక్రమంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

విశాలాంధ్ర- సత్యవేడు:రాష్ట్రంలో పేద ప్రజల ఆర్థిక అభివృద్ధి కోసం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని క్యాడర్ లేని ప్లాట్ ఫామ్ నాయకులు కొందరు సైకో అని విమర్శించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగళవారం పెద్దఈటిపాకం సచివాలయ ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్కు జగనే ఎందుకు కావాలన్న కార్యక్రమం సర్పంచులు రూబెన్, గోవిందస్వామి, ఎంపిటిసి సెల్వి రమణ అధ్యక్షతన ఎంపీడీవో చంద్రశేఖర్ పర్యవేక్షణలో జరిగింది.ముఖ్య అతిథులుగా జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి,సచివాలయ మండల కన్వీనర్ సోమశేఖర్, వ్యవసాయ మండల సలహా సంఘం చైర్మన్ శ్యాం ప్రసాద్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రతిపక్ష పార్టీకి చెందిన కొందరు నాయకుల ఉద్దేశించి ఆయనపై వ్యాఖ్యలు చేశారు.క్యాడర్ లేని ప్లాట్ ఫామ్ నాయకులు చెప్పింది కూడా మీడియాలో రావడం శోచనీయమన్నారు.ఇటువంటివి ప్రచురించే ముందు చెప్పేవారు క్యాడర్ ఏమిటో చూడాలన్నారు. . అంతకుమునుపు చిన్నఈటిపాక గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పార్టీ జెండాను ఎగరవేశారు.అనంతరం పెద్దఈటిపాకం సచివాలయంలో సంక్షేమ పథకాల లబ్ధి వివరాలతో కూడిన డిస్ప్లే బోర్డును ఆయన ఆవిష్కరించారు.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి తదితరులను స్థానిక సర్పంచులు గజమాలతో సత్కరించారు.కాగా రోజుకు ఐదు ఇండ్లు సందర్శించి పార్టీ నెరవేర్చిన హామీలు,టిడిపి నెరవేర్చకుండా వదిలేసిన హామీలను చదివి వినిపించి ఆంధ్రప్రదేశ్కు జగనే ఎందుకు కావాలన్న ఉద్దేశంపై ప్రజల అభిప్రాయాలు సేకరించాలని ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు గ్రామ వాలంటీర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు రవి రెడ్డి,శేఖర్,సురుటుపల్లి ఆలయ ధర్మకర్తల మండల సభ్యులు మునివేలు,ప్రభుత్వ ఆసుపత్రిలో సలహా సభ్యులు గోవిందస్వామి, వైఎస్ఆర్సిపి నాయకులు శ్రీనివాసులు రెడ్డి,ఢిల్లీబాబుయాదవ్,రాజేష్, రాబర్ట్, పలని,గురునాథం,పూల పలని,టెంకాయ కిష్టయ్య, సన్యాసయ్య, ఎంఈఓ రవి,ఉపాధి పీఓ కృష్ణయ్య ,వైయస్సార్ క్రాంతి పథకం ఏపీఎం స్వర్ణలత, ఈవోఅండ్ ఆర్డి మునిరవికుమార్ ,పంచాయతీ సెక్రెటరీ జలజశ్రీ,,రమణమూర్తి ,వీఆర్వో శేఖర్,పలువురు గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

నాడు నేడు పనులను వెంటనే ప్రారంభించాలి

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: పుత్తూరు పట్టణ ప్రాంతంలోని నాడు నేడు పథకం కింద ఐసిడిఎస్ పుత్తూరు ప్రాజెక్టు పరిధిలోని 44 అంగన్వాడీ కేంద్రాలకు రిపైర్స్ కోసము నాలుగు కాంపోనెంట్ల కింద పనులు చేయడానికి శిక్షణా కార్యక్రమం పుత్తూరు గర్ల్స్ హై స్కూల్ నందు నిర్వహించడం అయినది ఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శేఖర్ రెడ్డి హాజరయ్యి నాడు నేడు పనులు చేసుకోవలసిన క్రమం తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో కమిటీల ఏర్పాటు పనుల క్రమం ఒప్పంద పత్రం ఫండ్స్ రిజిస్టర్లు నిర్వహించవలసిన విధానం గురించి ప్లానింగ్ కోఆర్డినేటర్ రామచంద్రారెడ్డి టెక్నికల్ సపోర్ట్ ఎక్స్పర్ట్ రాజేష్ మహిళా శిశు సంక్షేమ శాఖ నుండి శ్రీ షరీఫ్ వివరించారు ఈ శిక్షణా కార్యక్రమానికి ఎంఈఓ తిరుమల రాజు లు పుత్తూరు ప్రాజెక్ట్ సిడిపిఓ కసిరెడ్డి పద్మజ ఏఈ లు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు అంగన్వాడీ వర్కర్లు మరియు ఐసిడిఎస్ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

చట్ట విరుద్ధంగా ప్రభుత్వ కార్యాలయాల ముందు

వైసిపి జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర పుత్తూరు టౌన్ : పుత్తూరు కార్యాలయాల వద్ద జాతీయ జెండా ఆవిష్కరణకు మాత్రమే అనుమతి ఉందని చట్ట విరుద్ధంగా ప్రభుత్వ కార్యాలయాల ముందు వైసిపి జెండా ఆవిష్కరించారని అడ్మిన్ సెక్రటరీకి టిడిపి జిల్లా బీసీ సెల్ పార్టీ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి వినతి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుత్తూరు మున్సిపాలిటీపలూరుసచివాలయం ప్రభుత్వ కార్యాలయం పరిధిలో ఈనెల తొమ్మిదవ తారీకు గురువారం వైయస్సార్ పార్టీ జెండాను ఆవిష్కరించాలని అన్నారు. అలాంటి పార్టీ జెండా ఆవిష్కరణ కొరకు తమరు ఏమైనా అనుమతిని ఇవ్వడం జరిగిందా లేదా అలా మీరు అనుమతిని ఇచ్చి ఉన్నట్లయితే ఏం నిబంధనలు మేరకు వైఎస్ఆర్ పార్టీ జెండా ఆవిష్కరణకు అనుమతి ఇచ్చారని ప్రశ్నించారు. మీరు అనుమతిని ఇచ్చిన పక్షంలో మాకు కూడా ఆంధ్ర ప్రదేశ్ ను సుదీర్ఘకాలం పాటు పరిపాలన చేసిన తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ కూడా మనపల్లారు సచివాలయం పరిధిలోని అనుమతిని ఇవ్వాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి, పుత్తూరు పట్టణ బీసీ సెల్ ఉపాధ్యక్షులు సంతోష్, వార్డ్ పార్టీ అధ్యక్షులు చొక్కలింగ రెడ్డి, వార్డు ప్రధాన కార్యదర్శి అర్జున్ రెడ్డి, వార్డు అధికారప్రతినిధికుప్పారెడ్డి, నారాయణ మహేష్ నాయకులు శివలింగం సురేష్, మణి రెడ్డి,రవి, నాగరాజు కనెప్ప రెడ్డి తదితరులు పాల్గొన్నారు

ఆస్పత్రి భవన నిర్మాణాన్ని పరిశీలించిన ఎస్ఈ

విశాలాంధ్ర - పాకాల : స్థానిక పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో నిర్మిస్తున్న బ్లాక్ ప్రైమరీ హెల్త్ యూనిట్ ను మంగళవారం పంచాయతీరాజ్ ఎస్. ఇ చంద్రశేఖర్ రెడ్డి పరిశీలించారు. 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న భవనాన్ని చంద్రశేఖర్ రెడ్డి పరిశీలించి తగు సూచనలు చేశారు. భవన నిర్మాణ నాణ్యత విషయంలో నిర్దిష్ట ప్రమాణాలు పాటించాలని, అలాగే సకాలంలో భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ కు సూచించారు.

తిరుపతి జిల్లా ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య

ఏపీ యుటిఎఫ్ ఎన్నికలు ఏకగ్రీవం

విశాలాంధ్ర పుత్తూరు టౌన్ : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రెండవ కౌన్సిల్ సమావేశాలు కన్వెన్షన్ హాలు పుత్తూరులో జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీ ఎన్నిక ఆదివారం రాత్రి ఏకగ్రీవంగా జరిగింది అని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు తెలిపారు. ఎన్నికల అధికారిగా యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బత్తల లక్ష్మీరాజా, పరిశీలకులుగా రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు మరియు రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎస్ నాయుడు వ్యవహరించారు. ఎన్నిక కాబడిన తిరుపతి జిల్లా నూతన కమిటీ యుటిఎఫ్ తిరుపతి జిల్లా అధ్యక్షులుగా రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా కే. ముత్యాల రెడ్డి (రేణిగుంట) గౌరవ అధ్యక్షులుగా కే శేఖర్ (సూళ్లూరుపేట), సహాధ్యక్షులుగా ,సూర్య ప్రకాష్ ,కందల శ్రీదేవి (నారాయణవనం) ,కోశాధికారిగా పి రమేష్ నాయుడు (పాకాల) జిల్లా కార్యదర్శులుగా దండు రామచంద్రయ్య(రేణిగుంట) బండి మధుసూదన్ రెడ్డి (తిరుపతి అర్బన్), ఎన్ శేఖర్ (వడమాల పేట), ఏ పద్మజ (తిరుపతి రూరల్), ఎం కుమారస్వామి (చిట్టమూరు) కె ప్రభాకర్ (సూళ్లూరుపేట), జి సుధీర్ (గూడూరు రూరల్), ఏ హరిబాబు (ఓజిలి), ఐ. మస్తానయ్య (చిట్టమూరు), సీ సురేష్ (తిరుపతి), కె మోహన్ బాబు (శ్రీ కాళహస్తి రూరల్), ఓ .విజయ కుమార్ (తొట్టంబేడు), సి వెంకట కృష్ణయ్య (బియ్యం కండ్రిగ), గీతమ్మ (పుత్తూరు) రాష్ట్ర కౌన్సిలర్లుగా దేవరాల నిర్మల (తిరుపతి అర్బన్), కే సదాశివరెడ్డి (ఎర్రవారి పాలెం), ఎం రామమూర్తి రాజు (నాయుడుపేట), టి వాసుదేవరావు (గూడూరు అర్బన్), వై విజయశ్రీ (తొట్టంబేడు), కే ఆదినారాయణ (వెంకటగిరి), బి రమేష్ బాబు (కోట) ఆడిట్ కమిటీ కన్వీనర్ గా ఎన్. మోహన్ (తిరుపతి అర్బన్), ఎస్ బాబు (తడ), పి శివకుమార్ (శ్రీకాళహస్తి), ఎం నాగేశ్వరరావు (గూడూరు), సురేష్ (పుత్తూరు), ఓ దీపిక కే చంద్రశేఖర్ (రేణిగుంట) జిల్లా మహిళా కమిటీ కన్వీనర్ గా కే ఎం ఎస్ సునీల (సూళ్లూరుపేట), సోషల్ మీడియా కన్వీనర్ గా కే భాస్కర్ (పుత్తూరు), ఐక్య ఉపాధ్యాయ కన్వీనర్ గా ఓ. మునయ్య (కేవీబీ పురం), ఓ పి ఎస్ సాధన కమిటీ కన్వీనర్ గా ఎస్ ఈ నరేష్ (పిచ్చాటూరు), అక్యడమిక్ సెల్ కన్వీనర్ గా నరసింహులు కల్చరల్ కన్వీనర్ గా ఎస్ బాబు (తడ) ఎం టి ఎస్ టీచర్ల కన్వీనర్ గా కే. లోకనాథం (పుత్తూరు) లు ఎన్నికైనారు.

తిరుచ్చి వాహనంపై తిరుమాడ వీధుల్లో ఊరేగుతూ

భక్తులకు దర్శనమిచ్చిన కళ్యాణ వెంకన్న

విశాలాంధ్ర - చంద్రగిరి: రోహిణి నక్షత్రం పురస్కరించుకుని శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో మంగళవారం రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ కృష్ణులు బంగారు తిరుచ్చి వాహనంపై ఆలయ మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మంగళ హారతులు సమర్పించి స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారు. ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏ ఈ ఓ యం గోపీనాథ్, సూపరింటెండెంట్ తేనేపల్లి వెంకటస్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, ఆర్జితం ఇన్స్పెక్టర్ అనుం బట్టు ధన శేఖర్,అర్చకులు కె యస్ రాజు స్వామీ అర్చక, రవిచంద్రన్ అధ్యాపక, ఘనాపాటి తిరువెంగడం స్వామి పరిచారిక, సెక్యూరిటీ సిబ్బంది కె యస్ మూర్తి భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమ్మిట్ -1 పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు:- పులిచెర్ల మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం సమ్మె -1 పరీక్షలు ప్రారంభమయ్యాయి .కావేటి గారి పల్లె జిల్లా ఉన్నత పాఠశాలలో ఎంఈఓ లు సిద్ధరామయ్య ,పోకల తాతయ్యలు సమ్మేట్ -1పరీక్షను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మిట్ -1 పరీక్షల ద్వారా విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మంజువాణి, సి ఆర్ పి మునీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే: కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మాజ్యోతి రావు పూలే అని, అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశారని జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ మహాత్మాజ్యోతి రావు పూలే సేవలను కొనియాడారు.. 133 వ మహాత్మా జ్యోతి రావు పూలే వర్ధంతి సందర్భంగా మంగళవారం జిల్లా సచివాలయం లోని గ్రీవెన్స్ హాల్ నందు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జ్యోతి రావు పూలే చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ మాట్లాడుతూ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడైన జ్యోతీరావ్ గోవిందరావ్ పూలే మహారాష్ట్ర లోని సతారా జిల్లాలో 1827 ఏప్రిల్ 11న జన్మించారన్నారు. తన చిన్నతనం లోనే మానవ హక్కుల ప్రాథమిక సూత్రాలపై జ్ఞానాన్ని సంపాదించారన్నారు. సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని పూలే భావించారని, స్త్రీలు విద్యావంతులు కావడానికి కృషి చేశారన్నారు. 1848 ఆగస్టులో బాలికలకు పాఠశాల స్థాపించారని, ఈ పాఠశాలలో అన్ని కులాలకు ప్రవేశం కల్పించడం, అంటరానివారికి కూడా బోధన చేసేవారన్నారు. బ్రిటిష్ ప్రభుత్వం ప్రాథమిక విద్యను నిర్లక్ష్యం చేయడాన్ని పూలే విమర్శించేవారన్నారు. స్త్రీ, పురుషుల మధ్య లింగవివక్షను పూలే విమర్శించేవారని, సమానత్వం, స్వేచ్ఛ, ఐకమత్యంతో కూడిన సమసమాజాన్ని కాంక్షించారన్నారు. శ్రామిక ప్రజల కోసం 1855లో 'రాత్రి బడి' ని స్థాపించారన్నారు. బలహీన వర్గాల ఆశాజ్యోతి గా ఉంటూ ఆదర్శ వంతమైన సిద్ధాంతాలతో మహిళాభ్యుదయం కొరకు పాటుపడిన మహోన్నత వ్యక్తి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ పద్మనాభం, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ ప్రసన్న, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలోనే అర్హులందరికీ నవరత్నాలు అమలు

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు:-వైసీపీ పాలనలోనే నవరత్నాలుఅమలు చేసి అన్ని వర్గాలకు న్యాయం చేకూరిందని జెడ్పిటిసి మురళీధర్, ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి అన్నారు కావేటి గారి పల్లెలో మంగళవారం కార్యక్రమం నిర్వహించారు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు నాదముని రెడ్డి, సచివాలయాల కన్వీనర్ మురవత్ భాషా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగరాజ ప్రసాద్ వైసిపి నాయకులు ,కార్యకర్తలు సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

స్మశానదారి ఆక్రమణపై ఆందోళన

విశాలాంధ్ర-కోట:- మండల పరిధిలోని కొత్తపట్నం పంచాయతీ చిన్న గోవిందపల్లి గ్రామ గిరిజనులు స్మశానానికి వెళ్లే దారి ఆక్రమణపై మంగళవారం తాహసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 కుటుంబాల గిరిజనులమైన తాము గత 50 సంవత్సరాలుగా ఇక్కడే నివసిస్తున్నామని ఎవరైనా మృతి చెందినట్లయితే దహన సంస్కారాలు చేసుకునేందుకు సర్వే నెంబర్ 509 మీదుగా మాకు దారి ఉంది.అయితే కొంతమంది ఆదారిని ఆక్రమించి స్మశానానికి వెళ్లేందుకు వీల్లేకుండా గట్టు వేసి రాళ్లునాటించారని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా మరో రెండు ఎకరాలు ఆక్రమించుకుని ఉన్నారనిపేర్కొన్నారు. ఆక్రమించుకున్న రెండు ఎకరాలను కూడా విడిపించి గిరిజనులకు నివేశ స్థానాలు ఇప్పించాలని వారు కోరారు.అధికారులు వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని వేడుకొన్నారు.ఈ కార్యక్రమంలో గోవిందపల్లి గ్రామ గిరిజనులు పాల్గొన్నారు.

కల్లూరు లో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి

విశాలాంధ్ర - పులిచెర్ల-కల్లూరు:- పులిచెర్ల మండలంకల్లూరులో మంగళవారం జిల్లా సహకార ప్రింటింగ్ ప్రెస్ చైర్మన్ గోటూరి మురళీమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిని జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ ఎన్. ఎస్ .రెడ్డి ప్రకాష్ ,బోయకొండ మాజీ పాలకమండలి సభ్యులు రాయల్ మోహన్ ,రాష్ట్ర బీసీ నాయకులు సంపంగుల వెంకటరమణ, కుమ్మరి శాలివాహన జిల్లా కమిటీ సభ్యులు చీమలమర్రి గురుస్వామి, పాల ఏకిరి సంఘం జిల్లా అధ్యక్షులు కొండ మురళీ, శ్రీధర్ , ఆనంద ,గంగయ్య ,బి.మునీశ్వర నాయకులు రామ్ కుమార్ రెడ్డి, నిరంజన్ రెడ్డి ,రమేష్ రెడ్డి, బొక్క సం విజయ్ కుమార్, ఆరంగం వంశీ కుమార్, ప్రభాకర్ ,నాగయ్య, విక్రమ్,శ్యామ్ రెడ్డి, సయ్యద్ బాషా, రెడ్డి రూపేష్, దేవా, రెడ్డి భాష ,సునీల్ ,సాదిక్ ,అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

కాణిపాకం దేవస్థానం

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఎం.ఎస్ .బాబు

విశాలాంధ్ర - ఐరాల: స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దర్శనార్థం పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే ఎమ్మెస్ .బాబు కాణిపాకం విచ్చేశారు. వారిని ఆలయ చైర్మన్ ఏ. మోహన్ రెడ్డి స్వాగతం పలికి, స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం వేద పండితులచే ఆశీర్వచనం, స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం చైర్మన్ కార్యాలయం నందు 2024 వ నూతన సంవత్సరం క్యాలెండర్లను ఎమ్మెల్యే ఎమ్మెస్ .బాబు, చైర్మన్ ఏ. మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌పి నాయకులు పాలకల వినయ్ కుమార్ రెడ్డి, మరియు నాయకులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర - రామకుప్పం : ప్రకృతి వ్యవసాయ సాగు పై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతు సాధికార సంస్థ సీ ఈవో రామారావు తో కలిసి అంతర్జాతీయ బృందం రెండు రోజుల పర్యటన లో భాగంగా రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా రామకుప్పం మండల పరిధిలోని విజలాపురం పంచాయతీ అంకిరెడ్డి పల్లి వ్యవసాయ పొలాలను సందర్శించారు రైతులతో సీ ఈవో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయం అభివృద్ధి కి కృషి చేస్తుందని ఇప్పటికే మన రాష్ట్రంలో సుమారు మూడు లక్షల మంది రైతులు ప్రకృతి వ్యవసాయం చేసుకుంటున్నారని తెలిపారు అదేవిధంగా సారవంతమైన భూములలో తక్కువ ఖర్చుతో ఎక్కువ ది గుబడి తో పాటు ఎక్కువ ఆదాయం పొందే అవకాశాలను ఎలా సద్వినియోగం చేసుకోవాలి అనే అంశంపై రైతులకు అవగాహన కల్పించారు కార్యక్రమంలో విదేశీ పర్యాటకులు విందాయ్, దిమోనియా, మారికా, తిమాటిక్ లీడర్ రాము జిల్లా ప్రాజెక్టు మేనేజర్ జి వాసు, మరియు మండల వ్యవసాయ శాఖాధికారిణి అమృత, మరియు వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు రైతులకు తదితరులు పాల్గొన్నారు

పూలే స్ఫూర్తితో అణగారిన వర్గాలు రాజ్యాధికారం

బహుజన నాయకుల ఆధ్వర్యంలో పూలేకు ఘన నివాళులు

విశాలాంధ్ర - గూడూరు : పూలే స్ఫూర్తితో అణగారిన వర్గాలు రాజ్యాధికారం సాధించాలని బహుజన నాయకులు ఉద్ఘాటించారు. మంగళవారం భారత దేశ తొలి సామాజిక విప్లవ ఉద్యమ నాయకుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమం గూడూరులో బహుజన నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక తాలూకా ఆఫీస్ రోడ్డు వద్ద ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాల వద్ద 133వ వర్ధంతి సందర్భంగా పలువురు బహుజన నాయకులు పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బహుజన నాయకులు నాశిన భాస్కర్ గౌడ్, ఉడతా శరత్ యాదవ్ లు మాట్లాడుతూ సామాజిక న్యాయం నినాదంతో అణగారిన వర్గాల చైతన్యానికి కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అన్నారు. విద్య లేని తనమే వెనుక బాటుకు కారణమని భావించి బహుజనులకు చైతన్యం కల్పించి విజ్ఞాన మార్గానికి బాటలు వేసిన మహనీయుడు పూలే అన్నారు. ముఖ్యంగా మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి అన్నారు. కులం పేరుతో తరతరాలుగా అణచివేతకు గురవుతున్న బడుగు, బలహీన వర్గాలకు పూలే అండగా నిలిచారన్నారు. భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా కోట్లాది ప్రజానీకం కోసం, పేద, అణగారిన, అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడారన్నారు. స్త్రీలకు విద్య నిషేధం అని ప్రవచించిన మనుస్మృతిని తిరస్కరించి మహిళలకు అండగా నిలిచి వారికి కూడా సమాజంలో పురుషుల్లాగే స్వేచ్ఛగా జీవించే హక్కు ఉందని చాటిచెప్పారన్నారు. ఆయన గొప్ప మహనీయుడని కొనియాడారు. అంతకుముందు పూలే దంపతుల విగ్రహాల ఎదుట నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ తాజుద్దీన్, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయిస్ డివిజన్ అధ్యక్షులు గోవింద్ నాయక్, మల్లికార్జున, రవి నాయక్, ఇన్సాఫ్ రాష్ట్ర సమితి ఉప కార్యదర్శి షేక్ జమాలుల్లా, మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

నగరంలో రోడ్ల విస్తరణకు సహకరించండి :ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

విశాలాంధ్ర-చిత్తూరు : చిత్తూరు నగరంలో ప్రధాన రహదారుల వెడల్పు, అభివృద్ధి పనుల కోసం గొప్ప మనసుతో సహకరించాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. నగరంలోని ఐదు ప్రధాన రహదారుల విస్తరణ, అభివృద్ధి పనులను ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలనే అంశంపై సంబంధిత భవన యజమానులు, పట్టణ అభివృద్ధి కమిటీ సభ్యులతో మంగళవారం సాయంత్రం నగరపాలక కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరంలో ఎమ్మెస్సార్ సర్కిల్ నుండి వెంకుశ కల్యాణ మండపం వరకు, ఎమ్మెస్సార్ సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు, ఎమ్మెస్సార్ సర్కిల్ నుండి గుడియాత్తం రోడ్డు వరకు, గాంధీ రోడ్డు నుండి ఎఫ్సిఐ గోడౌన్ వరకు, పాత కోర్టు డౌన్ నుండి మురకంబట్టు హైవే వరకు రహదారులను వెడల్పు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నగర అభివృద్ధి, భావితరాల భవిష్యత్తు కోసం భవన యజమానులు మంచి మనసుతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నగరం చుట్టుపక్కల అన్ని రహదారులు అభివృద్ధి చెందుతున్నాయని, ఇదే తరుణంలో నగరంలోని రోడ్ల విస్తరణ జరిగితే నగరం అన్ని రకాలుగా అభివృద్ధి సాధిస్తుందన్నారు. ప్రధాన రహదారులను 80 అడుగుల వెడల్పుతో అభివృద్ధి చేయడానికి అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు. రహదారుల విస్తరణలో భూములు కోల్పోయే వారికి ప్రభుత్వం నుండి అందే టీడీఆర్ బాండ్లకు అదనంగా నగరపాలక సంస్థ తరపున మరింత సాయం చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. న్యాయపరమైన ఇబ్బందులను ఏ విధంగా అధిగమించాలని అంశంపై అందరూ కలిసి కూర్చొని మాట్లాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇదే అంశంపై భవన యజమానుల నుంచి సలహాలు సూచనలు స్వీకరించారు. 80 అడుగుల రోడ్డు విస్తరణకు సంబంధించి యజమానులు, నగర అభివృద్ధి కమిటీ సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. కమిటీ అందించే సూచనలు సలహాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో మేయర్ ఎస్ అముద, కమిషనర్ అరుణ, డిప్యూటీ మేయర్ ఆర్ చంద్రశేఖర్, నగర పాలక పాలక లీగల్ అడ్వైజర్ లోకనాథరెడ్డి, ఎంఎస్సీ నవీన్ కుమార్, సహాయ కమిషనర్ గోవర్ధన్, ఏసిపీ రామ కృష్ణుడు నగరపాలక అధికారులు, పట్టణ అభివృద్ధి కమిటీ సభ్యులు, భవన యజమానులు పాల్గొన్నారు.

ఆహార నాణ్యత పాటించకపోతే చర్యలు తప్పవు - హెల్త్ ఆఫీసర్ అన్వేష్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి పుణ్యక్షేత్రంలోని హోటళ్ళు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో విక్రయించే ఆహారంలో నాణ్యత పరమైన ప్రమాణాలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, తిరుపతి జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ మద్దిలేటి హెచ్చరించారు. తిరుపతి లక్ష్మీపురం సర్కిల్ వద్ద ఉన్న బార్బీ క్యూ నేషన్, మరో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో నాణ్యత లేకుండా ఫుడ్ అమ్ముతున్నారనే ఫిర్యాదు రావడంతో మంగళవారం మున్సిపల్ ఆరోగ్యాధికారి డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ మద్దిలేటి లు హోటల్లోని వంటగదులను తనిఖీ చేసి పాచిన పదార్థాలు, వారం రోజుల క్రితం ఫ్రిజ్లో ఉంచిన మాంసమును స్వాధీనం చేసుకొని ల్యాబ్ కు తరలించి, సంబంధిత హోటల్స్ కు నోటీసులు జారీ చేసి జరిమానా విధించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ ఆరోగ్య అధికారి అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతి నగరంలో ప్రజలకు నాణ్యతలేని ఆహారం అమ్మి సొమ్ము చేసుకోవాలని చూస్తే కమిషనర్ హరిత ఐఏఎస్ ఆదేశాల మేరకు చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో వేటరనరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, శానిటరీ ఇన్స్ పెక్టర్లు, శానిటరీ మేస్త్రీలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆశ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గం ఎంపిక

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ఆశ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు హైమావతి, చాముండేశ్వరిలు మాట్లాడుతూ ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారానికి సంఘటితంగా పోరాడుదామని పిలుపునిచ్చారు. గూడూరు నియోజకవర్గంలో ఆశ వర్కర్స్ యూనియన్ బలోపేతానికి కృషి చేసామన్నారు. ఏఐటీయూసీ జెండా ఆశ కార్మికులకు కొండంత అండగా ఉంటుందన్నారు. అనంతరం ఆశ వర్కర్స్ యూనియన్ నియోజకవర్గ నూతన సమితిని ఎన్నుకున్నారు. నియోజకవర్గ సమితి అధ్యక్షురాలుగా ప్రసన్న, ఉపాధ్యక్షులుగా ఈ. అంకమ్మ, కె. పెంచలమ్మ, ప్రధాన కార్యదర్శిగా ఎస్ పెంచలమ్మ, సహాయ కార్యదర్శిగా ఏ. శ్రీజ వజ్రమ్మ, కోశాధికారిగా నీరజ, సమితి సభ్యులుగా 13 మంది, ఆఫీస్ బేరర్లుగా ఏడుగురిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పూలే దంపతులు దేశానికి ఆదర్శం

విశాలాంధ్ర - గూడూరు : మహిళా సాధికారతకు తొలి అడుగు వేసిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిబాపూలే అని అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిబాపూలే దంపతులను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వరప్రసాద్ వెల్లడించారు. జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా మంగళవారం గూడూరు పట్టణంలోని హెడ్ పోస్టర్ ఆఫీస్ సమీపంలో పూలే విగ్రహానికి ఎమ్మెల్యే వరప్రసాద్, నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరప్రసాద్ మాట్లాడుతూ అసమానత్వాలను రూపుమాపి మహిళా విద్యకై జ్యోతిబాపూలే ఎంతో కృషి చేశారన్నారు. తన భార్యకు విద్యను నేర్పించి ఎన్నో పాఠశాలలు ఏర్పాటు చేసి అందరికి విద్యను అందించారని గుర్తు చేశారు. మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే దంపతులను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని సూచించారు. ఆ మహనీయుల విగ్రహాలు సొంత నిధులతో ఏర్పాటు చేయడం అదృష్టంగా బావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మిడి శ్రీనివాసులు, మురళి, గోవి రమణయ్య, మోబిన్ బాష, బాలకృష్ణారెడ్డి, భాస్కర్ గౌడ్, ప్రసాద్ గౌడ్, అన్నం మురళి, అల్తాఫ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



రామ రాజ్య స్థాపనే టీడీపీ లక్ష్యం

మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్

విశాలాంధ్ర - గూడూరు : రాష్ట్రంలో రౌడీ రాజ్యం కొనసాగుతోందని, రామన్న రాజ్యం కోసం చంద్రబాబును సీఎం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం గూడూరు మండలం విందూరు గ్రామంలో బాబు షూరిటీ - భవిష్యత్ కి గ్యారెంటీ ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులపై దాడులు, ప్రశ్నించేవారిపై అక్రమ కేసుల బనాయింపు వైసీపీ పాలకులకు లేటెస్ట్ ట్రెండ్ గా మారిందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దళితులకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదన్నారు. ప్రజలు అంతా గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజా వేదికలో ఆ ప్రాంత ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొండూరు వెంకటేశ్వర్లు రాజు, ఏగిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి, బొమ్మిరెడ్డి పెంచలరెడ్డి, గడ్డం నారాయణ రెడ్డి, పట్టాభి రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచరామయ్య,మండల ప్రధాన కార్యదర్శి ముమ్మడి అమరేంద్ర, మండల నాయకులు లక్కు కృష్ణా రెడ్డి, రంగారెడ్డి, వెంకటేశ్వర్లు నాయుడు, మట్టం శ్రావణి రెడ్డి, మారుబోయిన దామోదర్, శివయ్య, ఏసుపాక పెంచలయ్య, బట్టేపాటి కృష్ణయ్య, స్థానికులు మాధాన గురుబ్రహ్మం, దందోలు పెంచలయ్య, షేక్. నాగూర్, మల్లి మస్తాన్, గొర్తల కృష్ణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంతవేలూరులో సంక్షేమ పథకాలు పట్టిక ఆవిష్కరణ

విశాలాంధ్ర-వరదయ్యపాలెం :సంతవేలూరు సచివాలయం ఆవరణలో సంతవేలూరు సర్పంచ్ నందయ్య, కువ్వాకొల్లి సర్పంచ్ చంద్రయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంకు జడ్పీటీసీ వెంకటేశ్వర్లు,రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్ బాబు,స్థానిక ఎంపీటీసీ మణి ,వైసీపీ మండల కన్వీనర్ నాయుడు దయాకర్ రెడ్డి,జేసీఎస్ కన్వీనర్ కే వెంకటయ్య(చిన్న),ఏఎంసి వైస్ చైర్మన్ సుబ్రహ్మణ్యం రెడ్డి,నాయకులు దామోదర్ రెడ్డి,లక్ష్మణరెడ్డి,పరందామరెడ్డి,పాల్గొన్నారు. ఈ సందర్భంగా సచివాలయం నందు అధికారులు,నాయకులు సంక్షేమ పథకాల పట్టిక ను ఆవిష్కరించారు. సంతవేలూరు సచివాలయం పరిధిలో ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా 25రకాల సంక్షేమ పథకాల ద్వారా 27,78,66,816/- లు అందించగా, పరోక్ష ప్రయోజనాలు 8 పథకాల ద్వారా ? 10,64,79,881/- మొత్తం కలిపి 38,43,46,697/-రూపాయలు అందించారు.

సుస్థిర జీవనోపాధులు కల్పనే లక్ష్యం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సుస్థిర జీవనోపాధులు కల్పనే లక్ష్యమని ఏపీడీ ప్రభావతి చెప్పారు. శ్రీకాళహస్తి స్త్రీ శక్తి భవనం లో మంగళవారం వై.యస్.ఆర్.క్రాంతి పథం వీఓఏ ల సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. ప్రభావతి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రతి మహిళా సంఘం లో వారి సొంత పొదుపు బ్యాంక్ లలో నిల్వ వుంచకుండా సభ్యులు జీవనోపాధి కొరకు ఉపయోగించుకోవాలని సూచించారు. వాటితో పాటు గ్రామ సంఘం, స్త్రీ నిధి, ఉన్నతి నిధులు తో పాటు, పి.యం.ఈ.జి.పి., పి.యం.యఫ్.యం.ఈ.లాంటి పథకాలతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న వై.యస్.ఆర్. ఆసరా, వై.యస్.ఆర్.చేయూత సున్నా వడ్డి ఉపయోగించుకొని ప్రతి మహిళ సుస్థిర జీవనోపాధి పొందాలన్నారు. తీసుకొన్న ప్రతి లోన్ 100 శాతం రికవరీ చేయాలని, ప్రతి సంఘం ఏ- గ్రేడ్ లో ఉంచాలన్నారు. లోకోస్ యాప్ లో ప్రతి సంఘం సభ్యుల వివరాలు నమోదు చేయాలన్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో బాగంగా గ్రామీణ పేదరిక తగ్గింపు ప్రణాళిక తయారీ త్వరగా పూర్తి చేసి గ్రామ సభలో పంచాయతీ ఆమోదం తీసుకోవాలని తెలిపారు. ఈ నెల 25 నుంచి జరుగుతున్న జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు ద్వారా ప్రతి సంఘంలో మార్పు తీసుకురావాలన్నారు. అనంతరం స్త్రీ నిధి ఏజియం హేమంత్ కుమార్ మాట్లాడుతూ... ప్రస్తుతం స్త్రీ నిధి ద్వారా జీవనోపాధి కల్పనకు ఒక్కొక్క సభ్యురాలుకు రూ.50వేలు నుంచి రూ.లక్ష వరకు సంఘానికి 10 మందికి 5 లక్షలు వరకు రుణం ఇవ్వడం జరుగుతోందన్నారు. దీనిని ప్రతి సంఘం ఉపయోగించుకొనేలా చేసి 100 శాతం రికవరీ చేయాలని తెలియజే శారు. ఏరియా కో-ఆర్డినేటర్ ధనంజేయ రెడ్డి మాట్లాడుతూ... ప్రాజెక్ట్ కార్యక్రమాలతో పాటు అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవడం, ఓటు వినియోగంపై అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం ఏపీయం మునెయ్య మాట్లాడుతూ... ప్రతి వీఓఏ కూడా ఎక్కడా అవినీతి కి పాల్పడకుండా సక్రమంగా పనిచేయాలన్నారు. ఎవరైనా అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో యస్.వి.ఈ.పి.ఏపియం-రేవతి, స్త్రీ నిధి మేనేజర్ వనజాక్షి, డియంజి.గరటారెడ్డి, సిసి లు మాదవయ్య, శ్రీనివాసులు, గంగులప్ప, మురళి, అన్ని గ్రామాలు విఓఏ లు పాల్గొన్నారు.

జెండర్ హింసా కార్యక్రమాలు

విశాలాంధ్ర - గుడిపాల : ఈ రోజు గుడిపాల మండలం లోని పానాటూరు పంచాయతీ సమాఖ్య లో అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేఖతను అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పానాటూరు గ్రామసమాఖ్యల పరిధిలో జెండర్ హింసా కార్యక్రమాలు, బాల్యవివాహాలు, రక్తహీనత, బాలిక విద్య ఈ 4అంశాలపై లైన్ డిపార్ట్మెంట్స్ తో కలిసి అవగాహన కార్యక్రమాలు జరిపారు, ఏపీఎం సుధారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం, సీసీలు ఎమ్మెస్ ఓబీలు ఈసీలు హాజరు అయినారు.

సంక్షేమ పథకాల కొనసాగాలంటే జగనే కావాలి

విశాలాంధ్ర-కోట:-కోట మండలం నెల్లూరు పల్లి కొత్తపాలెం గ్రామంలో వైకాపా నాయకుడు నేదురుమల్లి హరిశ్చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.ముందుగా రాష్ట్ర ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాల డిస్ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి గ్రామ ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోకపోతే ప్రజలు సంక్షేమ పథకాలను కోల్పోతారని కేవలం కొత్తపాలెం గ్రామపంచాయతీలోనే సంక్షేమ పథకాల ద్వారా 22 కోట్ల 60 లక్షలరూపాయలు లబ్ధిదారుల ఖాతాల్లో జమచేయడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బి.ప్రసన్న,మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి,గృహసారధుల కన్వీనర్ మోబిన్ భాష,నాయకులు శానంపూడి గోపాల్ రెడ్డి,నేదురుమల్లి.హరి ప్రసాద్ రెడ్డి,శ్యాం ప్రసాద్ రెడ్డి,ఎంపీడీవో భవాని తదితరులు పాల్గొన్నారు.

ఐఓసీఎల్‌తో ఏపీ ఎస్ఎస్‌డిసి ఒప్పందం

-జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు:నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాల ఆధునికీకరణ, యువతకు మరింత మెరుగైన శిక్షణ కార్యక్రమాల నిర్వహణ కోసం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఓసీఎల్)తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ (ఎ.పి.యస్.యస్.డి.సి) మరియు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (ఎన్ఎసి) సంయుక్తంగా ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఓసీఎల్) సీజీఎం యోహాన్ కుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ (ఎ.పి.యస్.యస్.డి.సి) నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (ఎన్ఎసి) సంయుక్తంగా ఒప్పందం చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారా 240 కుట్టుమిషన్లను ఐవోసీఎల్ ద్వారా ట్రైనింగ్ అయినటువంటి అన్ ఎంప్లాయిస్ కు ఫ్రీగా ఇవ్వడం జరుగుతుందని, పైప్ లైన్‌లుకల గ్రామాలకు ఆర్ఓ యూనిట్లను ఫ్రీగా ఇస్తామని చెప్పడం జరిగిందని, ఫ్యూచర్లో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబుల్ కింద ఐఓసీఎల్ కంపెనీ తరఫున మరెన్నో ఇలాంటి కార్యక్రమాలు మన చిత్తూరు జిల్లా ప్రజలకు అందిస్తామని ప్రకటించడం జరిగిందన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాంసబిలిటీ (సి ఎస్ ఆర్) ఫండ్ కింద రూ.18,65,200 చెక్కును జిల్లా కలెక్టర్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో కే. దినేష్ కుమార్, అడిషనల్ డైరెక్టర్ జనరల్ అఫ్ యాన్ ఎ సి ఎగ్జిక్యూటివ్ డైరెక్ట్ అఫ్ ఎ.పి.యస్.యస్.డి.సి, ఆర్. బాలమురుగన్ సీనియర్ ఆపరేషన్స్ మేనేజర్, సి.హెచ్. రఘువంశి, ఆపరేషనల్ మేనేజర్, యాన్. శ్యాంమోహన్, ఆర్ యస్‌డిఓ, అఫ్ ఎపియస్‌యస్‌డిసి, ఎం.గుణశేఖర్ రెడ్డి, డియస్ డిఓ, అఫ్ ఎ.పి.యస్.యస్.డి.సి, కే. విజయ ప్రతాప్, ఎ.డి, ఎన్ఎసి ఎపియస్‌యస్‌డిసి ఎన్ఎసి సిబ్బంది పాల్గొన్నారు.

పశువుల ఆసుపత్రి లో...భయం.. భయం

పైకప్పు పెచ్చులూడడంతో బయటకు కనిపిస్తున్న కడ్డీలు

పెచ్చులూడుతున్న పైకప్పు.. ఆందోళనలో సిబ్బంది

విశాలాంధ్ర -బాలాయపల్లి : ప్రభుత్వ కార్యాలయాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్న ప్రభుత్వం కనీసం శిథిలావస్తకు చేరుకున్న పశువులు ఆసుపత్రి గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. ప్రధానం గా మండలకేంద్రంలోని ప్రభుత్వ పశువుల ఆసుపత్రి శిథిలావస్థకు చేరుకుంది. ఆసుపత్రి గదుల పైకప్పు పెచ్చులూడి కడ్డీలు దర్శనమిస్తున్నాయి. మందులను భద్రపరిచే గది లో పెచ్చులూడి వర్షపు నీరు గదిలో ప్రవహిస్తుంది. దీంతో విలువైన

మందులు తడిచిపోయి పనికి రాకుండా పోతున్నాయి. దీంతో ఆసుపత్రి కి వచ్చే రైతులు ఆందోళన చేస్తున్నారు.పశువుల వైద్యాధికారి గదిలో పైకప్పు నుంచి ఎప్పుడు పెచ్చులూడి పైన పడుతాయో అని భయం భయంగా విధులు నిర్వహిస్తున్నారు . గదుల మరమ్మతులు చేపట్టాలని పశు వైద్యాధికారి గత మండల సాధారణ సర్వసభ్య సమావేశం లో గదులు బాగుచేయాలంటూ విన్నవించుకున్నారు. లేకపోతే విధులు నిర్వహించలేమని ఎంపీపీ, ఎంపీడీఓ దృష్టి కి తీసుకొని వచ్చారు.అయినా ఫలితం లేకుండా పోయిందని మండల ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇదిలా ఉండగా ఈ ఆసుపత్రి కి ప్రహరీ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు క్రిమి కీటకాలు, విషసర్పాలు ఆసుపత్రి లోకి వస్తున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రి లోకి పోవాలంటే మోకాళ్ళ లోతు బురద లో దాటుకుని పోవాల్సిందే. బురద దాటలేక కింద పడిపోతున్న రైతుల ఉదంతాలు ఎన్నో.ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి అసౌకర్యంగా ఉన్న పశువుల ఆసుపత్రి లో సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

గుండ్ల పల్లెలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం

విశాలాంధ్ర - ఐరాల: ఐరాల మండలం గుండ్లపల్లి లో మంగళవారం మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం సర్పంచ్ కె .రెడ్డమ్మ నరేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కన్వీనర్ బుజ్జి రెడ్డి పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగరాజ, ఈవో పిఆర్ డి కుసుమ కుమారి, పంచాయతీ సెక్రెటరీ టి.బేబీ, ఎంపీటీసీ లోకేశ్వర్ రెడ్డి,ఉప సర్పంచ్ విజయసింహారెడ్డి, సచివాలయ కన్వీనర్లు రవీంద్రారెడ్డి, హేమలత, కిషోర్ రెడ్డి, వినాయక రెడ్డి, బుజ్జి రెడ్డి, మునిరత్నం రెడ్డి, జయరాం రెడ్డి, సచివాలయ సిబ్బంది,గృహసారథులు, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ దేవత బంగారమ్మకు అభిషేకాలు

విశాలాంధ్ర -కార్వేటి నగరం: కార్వేటి నగరంలోని గ్రామదేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలతో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు భక్తులు పొంగల్లో పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు కే ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలి, కార్యదర్శి చంద్రశేఖర్ పిల్లే, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

యువత పట్ల క్రీడా స్ఫూర్తి నింపేలా డిసెంబర్ 15 నుండి 51 రోజుల పాటు

ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం:కలెక్టర్

క్రీడా పోటీలకు 15 సం. లు నిండిన వారు అర్హులు . .

విశాలాంధ్ర - తిరుపతి : ప్రారంభమైన రిజిస్ట్రేషన్ . . https://aadudaamandhra.ap.gov.in/login ద్వారా, 1902 నెంబర్ కి కాల్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు క్రికెట్, వాలీబాల్, బాడ్మింటన్, కబడ్డీ, ఖో - ఖో 5 క్రీడాంశాలతో ఆడుదాం ఆంధ్ర నిర్వహణ గ్రామ/వార్డు స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు కార్యక్రమం నిర్వహణ :.జిల్లా కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి ఆంధ్రప్రదేశ్ నందు 15 సంవత్సరములు పైబడిన యువతను క్రీడల యందు పాల్గొనేందుకు ప్రోత్సహించటం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకునేందుకు, వారికి మంచి మంచి అలవాట్లు అలవర్చుకోవడంలో క్రీడల ప్రాముఖ్యతను తెలుసుకోవాలనే ప్రధాన లక్ష్యంతో మన జగనన్న ప్రభుత్వం "ఆడుదాం ఆంధ్ర" అనే క్రీడా పోటీలను గ్రామీణ/వార్డు, మండల, నియోజకవర్గ మరియు రాష్ట్రస్థాయిలలో తేదీ 15.12.2023 నుండి 03.02.2024 వరకు ఎంపిక చేసిన 5 క్రీడాంశాలు పోటీ క్రీడలు (క్రికెట్, వాలీబాల్, బాడ్మింటన్, కబడ్డీ మరియు ఖో-ఖో) మరియు పోటీ లేని క్రీడలు (యోగ, టెన్నికాయిట్, మారథాన్) క్రీడలను నిర్వహించబడుతుందని తిరుపతి జిల్లా కలెక్టర్ మరియు చైర్మన్, డి.యస్.ఏ కే వెంకట రమణారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు 51 రోజుల పాటు తిరుపతి జిల్లా లోని 691 గ్రామ/వార్డు సచివాలయంలలో మ్యాచ్ లు నిర్వహించబడతాయి. ఈ క్రీడా పోటీలు జరుగు విధానం, మొదటిగా గ్రామ/వార్డు స్థాయి పోటీలు నిర్వహించబడతాయి, ఇందులో గెలుపొందిన జట్టు మండల స్థాయికి ఎంపిక కాబడతుంది, మండల స్థాయి గెలుపొందిన జట్టు నియోజకవర్గ స్థాయికి, నియోజకవర్గ స్థాయిలో గెలుపొందిన జట్టు జిల్లా స్థాయికి, జిల్లా స్థాయిలో గెలుపొందిన జట్టు రాష్ట్రస్థాయికి ఎంపిక అవుతారు.ఈ పోటీలలో గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు, ట్రోఫీస్, మరియు పతకాలు అందచేయటం జరుగుతుంది. నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయి మరియు రాష్ట్ర స్థాయి పోటీలలో గెలుపొందిన నగదు బహుమతులు ఇవ్వటం జరుగుతుంది.ఈ పోటీల నిర్వహణకు 05 క్రీడాంశాలలో కావలసిన అన్ని క్రీడా సామాగ్రి ని మొత్తం ప్రభుత్వం వారే ఏర్పాటు చేయడం జరుగుతుంది. అలాగే ఈ పోటీల నిర్వహణకు కావలసిన క్రీడా సామాగ్రి అన్ని జిల్లాలో అందచేయడం జరగింది. అలాగే పోటీల నిర్వహణకు కావలసిన మైదానాలు, స్టేడియాలు సంసిద్ధం చేయడం జిల్లాలో పూర్తికావొస్తుంది. గ్రామ సచివాలయం / వార్డు సచివాలయ స్థాయిలలో 10 మంది వాలంటీర్స్ ను ఎంపిక చేసి ఈ 5 క్రీడాంశాలలో పోటీల నియమ నిబంధనల పై శిక్షణ ఇవ్వడం జరుగుతుంది, జిల్లా ముఖ్య శిక్షకులు, ఫిజికల్ డైరెక్టర్లు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు కు శాప్ అధికారులతో ఈ 5 క్రీడంశాలలో నియమ నిబంధనలు, శిక్షణ, ఆడుదాం ఆంధ్ర పోటీల నిర్వహణపై చర్చ కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. ఈ ఆడుదాం ఆంధ్ర పోటీలు డిసెంబర్ 15 నుంచి మొదలై ఫిబ్రవరి 03 న విశాఖపట్నం లో రాష్ట్రస్థాయి సంబరాలలో ముగుస్తుంది.అలాగే ఆడుదాం ఆంధ్రటోర్నమెంట్ కి సంబంధించి క్రీడాకారుల రిజిస్ట్రేషన్ ఈరోజు (27 (సోమవారం) నుండి జరుగుతుంది అని శాప్ వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ధ్యానచంద్ర హెచ్.యం ఐ.ఏ.ఎస్ వారు సూచనలు జారీ చేశారని తెలిపారు.రిజిస్టర్ చేసుకోవడం ఎలా:15 సంవత్సరాల వయసు పైబడిన పురుషులు మరియు మహిళలు మీకు సమీపంలో ఉన్న సచివాలయంలో నమోదు చేసుకోవచ్చును. https://aadudamandhra.ap.gov.in/login వెబ్సైట్ నందు కూడా నమోదు చేసుకోగలరు.క్రీడలలో పోటీ చేయు వారు పేరు నమోదు కోసం 1902 నంబర్ కి కాల్ చేయవచ్చునని జిల్లా కలెక్టర్ మరియు చైర్మన్, డియస్ఏ తెలిపారు.

ఏఐటియుసి జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

తిరుపతి ఆటో వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఎన్. శివ పిలుపు

విశాలాంధ్ర - తిరుపతి:సాయంత్రం నాలుగు గంటలకు స్థానిక శ్రీ గంగమ్మ తల్లి రామ్ రహీం ఆటో స్టాండ్ నందు ఏ .వరుణరాం అధ్యక్షతన మహాసభల కరపత్రాలు విడుదల కార్యక్రమ జరిగినది ఈ కార్యక్రమానికి జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు ఎస్. పురుషోత్తం రెడ్డి .కార్యదర్శి ఎన్ .శివ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన తిరుపతి జిల్లా నందు ప్రథమ ఏఐటియుసి మహాసభలు డిసెంబర్ 17 18 19 తేదీలలో శ్రీ కాళహస్తి నందు జరుగుతున్నాయి ఈ మహాసభలు ఎంతో ప్రాధాన్యత గలవి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆటో కార్మికులు మహాసభలకు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులు ఎన్.పురుషోత్తం రాజు. శ్రీనివాస్ రెడ్డి. చంగల్ రాయులు. బాలసుబ్రమణ్యం. ప్రభాకర్. తదితరులు పాల్గొన్నారు.

మహా పడావో కార్యక్రమంలో జిల్లా నుండి ఏఐటీయూసీ నాయకులు

విశాలాంధ్ర - తిరుపతి : విజయవాడలో 27,28 తేదీల్లో రెండు రోజులపాటు జింఖానా గ్రౌండ్స్ లో జరుగుతున్న మహా పడావో కార్యక్రమంలో తిరుపతి జిల్లా నుండి పాల్గొన్న ఏఐటీయూసీ నాయకులు ప్రతినిధులు దేశ వ్యాప్తంగా 72 గంటల మహా పడవ కార్యక్రమాలు అన్ని రాష్ట్రాల్లో జరుగుతున్నాయి రాష్ట్రంలో పోలీసులు 26వ తేదీ పరిమిషన్ ఎవరి కారణంగా 27 28 తేదీల్లో 36 గంటల మహా పడావో కార్యక్రమానికి కార్మిక సంఘాల ఐక్యవేదిక రైతు సంఘాల సమైక్యాలు ఇచ్చిన పిలుపులో భాగంగా పెద్ద ఎత్తున జింఖానా గ్రామ్స్ నందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది అందులో తిరుపతి జిల్లా నుండి పెద్ద ఎత్తున ఏఐటియుసి నాయకులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా జాయింట్ సెక్రెటరీ చంద్రశేఖర్ రెడ్డి ఆఫీస్ బేరర్స్ సిహెచ్ శివకుమార్ వైయస్ మణి. మోహన్ రెడ్డి.ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదరులు.. హేమావతి.. చాముండేశ్వరి నాయకులు. వాణి, ధనమ్మ, భారతి. జ్యోతి. లాజరస్. రజాక్.భాను చంద్ర. వినయ్ రెడ్డి. మరియు. ఏఐటీయూసీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థినులు చరిత్ర సృష్టించాలి:మంత్రి రోజా

శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పిజి కళాశాలలో పూర్వ విద్యార్థినుల సమ్మేళనం

విశాలాంధ్ర - తిరుపతి : విద్యార్థినులు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా ధైర్యంగా ముందడుగు వేసి అనుకున్న రంగంలో రాణించి చరిత్ర సృష్టించాలని రాష్ట్ర మంత్రి ఆర్కె.రోజా పిలుపునిచ్చారు. తిరుపతిలోని టీటీడీకి చెందిన శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పిజి కళాశాలలో మంగళవారం వార్షిక పూర్వవిద్యార్థినుల సమ్మేళనం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల పూర్వవిద్యార్థిని, రాష్ట్ర మంత్రివర్యులు ఆర్.కె.రోజా విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగిస్తూ శ్రీవారి పాదాల చెంతగల ఈ కళాశాలలో చదువుకోవడం విద్యార్థినుల పూర్వజన్మ సుకృతమన్నారు. దాదాపు మూడు దశాబ్దాల తరువాత తిరిగి కళాశాలలో తన గురువులను కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళావిద్యను ప్రోత్సహిస్తోందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని, దాన్ని సాధించేందుకు అహర్నిశలు శ్రమించాలన్నారు. అనుకున్న స్థాయికి చేరుకుని తల్లిదండ్రులకు, కళాశాలకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. తాను ఈ స్థాయికి రావడానికి సహకరించిన కళాశాల అధ్యాపకులకు ధన్యవాదాలు తెలియజేశారు.మరో పూర్వ విద్యార్థి, తిరుపతికి చెందిన ప్రముఖ వైద్యురాలు డాక్టర్ కృష్ణప్రశాంతి మాట్లాడుతూ విద్యార్థినులకు ఏకాగ్రత ముఖ్యమని, దాన్ని పెంపొందించుకుంటే ఉన్నతస్థానాలకు చేరుకోవచ్చని చెప్పారు. కళాశాల విశ్రాంత తెలుగు విభాగాధిపతి డా. డి.ఎం.ప్రేమావతి మాట్లాడుతూ 70 ఏళ్ల అపూర్వమైన చరిత్ర కళాశాల సొంతమని, వేలాది మంది విద్యార్థినులను విద్యావంతులుగా తీర్చిదిద్దిందని తెలిపారు.టీటీడీ విద్యాశాఖాధికారి డా. ఎం.భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో చదువుకున్న విద్యార్థినులు చాలా రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారని తెలిపారు. కళాశాలకు ఏ ప్లస్ గ్రేడ్ వచ్చిందని, అటానమస్ దిశగా అడుగులు వేస్తోందని చెప్పారు. కార్యక్రమం అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. మహదేవమ్మ, అల్యూమినీ ప్రెసిడెంట్ శ్రీమతి వసుధ, వార్డెన్ శ్రీమతి విద్యుల్లత, తెలుగు అధ్యాపకురాలు డా.కృష్ణవేణి, పూర్వ ప్రిన్సిపాల్ డా. స్వరాజ్యలక్ష్మి ఇతర అధ్యాపకులు, పూర్వ విద్యార్థినులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ముక్కంటికి 3.5కిలోల వెండి విరాళం

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయానికి అమెరికాకు చెందిన ప్రేమ్ నాథ్ అనే భక్తుడు మంగళవారం 3.5కిలోల బరువు గల ఐదు బార్ల వెండిని విరాళంగా ఇచ్చారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి ఈ విరాళం స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలియ చేసి దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు బుల్లెట్ జయశ్యామ్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

మిథున్ రెడ్డిని కలిసిన మిద్దింటి కిషోర్

విశాలాంధ్ర - చౌడేపల్లి : లోకసభ ప్యానల్ స్పీకర్ రాజంపేట ఎంపీ పెదిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని రాజంపేట చిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గాల వైకాపా యువజన అధ్యక్షుడు మిద్దింటి కిషోర్ కబడ్డీ కార్యనిర్వహణ కమిటీ సభ్యులు తిరుపతిలోని ఆయన నివాసంలో మంగళవారం కలిశారు మండల కేంద్రమైన చౌడేపల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్ 17 బాల బాలికల కబడ్డీ పోటీలను సక్రమంగా ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి నిర్వాహకులకు కితాబు ఇచ్చారు పిల్లారి ఏజెన్సీస్ అధినేత పిల్లారి జీవన్ ప్రకాష్ జిల్లా ప్రైవేటు పిఈటీల కార్యదర్శి లీలా కుమార్ నాగ్ చౌడేపల్లి సర్పంచ్ శ్రీ రామ్ భరత్ వరుణ్ వసతుల కల్పనలో దాతల సహకారంతో చురుకుగా వ్యవహరించారు అంతేకాకుండా పోటీలను విజయవంతంగా ముగించినందుకు ఎంపీ నుంచి మనలను పొందారు ఎంపీ మిథున్ రెడ్డిని దుశాల వాళ్ళతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు రామచంద్రయ్య మాజీ ఎంపీపీ శ్రీరామ్ రెడ్డి ప్రకాష్ కడియాల మహేష్ పగడాల రాములు ఎంపీ ని కలిసిన వారిలో ఉన్నారు.

జ్యోతిరావు పూలే వ్యక్తి కాదు మహాశక్తి

చిత్తూరు ఎమ్మెల్యే శ్రీనివాసులు

విశాలాంధ్ర -చిత్తూరు: జ్యోతిరావు పూలే వ్యక్తి కాదని మహాశక్తిని చిత్తూర్ ఎమ్మెల్యే శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా చిత్తూరులోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే శ్రీనివాసులు మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ బుల్లెట్ సురేష్ లు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిసి ల ఆత్మగౌరవ ఉద్యమ పిత మహుడు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడి భావితరాలకు స్ఫూర్తిదాతగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

అంధకారంలో పల్లెటూర్లు

విశాలాంధ్ర - గుడిపాల : గుడిపాల మండలంలోని కరెంటు కోతలతో విసుగెత్తి పోయిన ప్రజలు, అసలే వర్షాకాలం రాత్రి వేళల్లో కరెంటు కోతలతో ప్రజలు (విద్యుత్ వినియోగదారులు) అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోని వైనం, దీంతో ప్రభుత్వం ఏర్పాటుచేసిన కస్టమర్ కేర్ 1912 విభాగానికి కాల్ చేసిన ఫలితం దక్కకపోయే సరికి మీడియాను ఆశ్రయించిన విద్యుత్ వినియోగదారులు.

ఏఐటియుసి జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయండి



విశాలాంధ్ర - వరదయ్యపాలెం : ఏఐటీయూసీ సత్తివేడు నియోజకవర్గం మహాసభ జరిగిన విషయం తెలిసిందే. ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినక రైతు సమస్యలను కార్మిక సమస్యలను నిరుద్యోగ సమస్యలను పట్టి పట్టనట్టు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తూ ఉంది. ఈ మహాసభలలో ఏఐటియుసి సత్యవేడు నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా. టి కోటేశ్వరరావును ఎన్నుకోవడం జరిగింది.కోటేశ్వరరావు మాట్లాడుతూ పిలుపునిచ్చారు కార్మికులు సమస్యల పట్ల ఏఐటీయూసీ ఆటో యూనినా. హమాలి ఆశ వర్కర్. గ్రీన్ అంబాసిడర్. పంచాయతీ కార్మికులు బిల్డింగ్ వర్కర్స్ డిసెంబర్ 17. 18. 19.తేదీలలో శ్రీకాళహస్తిలో జరుగు ఏఐటీయూసీ మహా సభలకు కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు అదేవిధంగా కార్మిక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతానని ఆయన అన్నారు.